నవతెలంగాణ
మెదక్
ఆదివారం | 28 జూలై 2024 | www.navatelangana.com
1

ఘనంగా ప్రారంభమైన పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ఓల్డ్ విలేజ్‌లో పెద్దమ్మ తల్లి ఆలయ ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలను నాలుగు రోజులపాటు ఘనంగా జరగ నున్నాయి. అందులో భాగంగా మొదటిరోజు శనివారం జరిగిన కార్యక్రమాల్లో మున్సిపల్ యువ జన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. పెద్దమ్మ తల్లి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని కోరుక పన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల అన్నం ఎలా తినాలి సార్



మధ్యాహ్న భోజనంలో పురుగులు పట్టించుకోని ఉపాధ్యాయులు

నవ తెలంగాణ-మిరుదొడ్డి

పురుగుల అన్నం ఎలా తినాలంటూ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధ్యాయులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మధ్యాహ్న భోజన కార్యక్రమం మధ్యాహ్న భోజన కార్మికుల నిర్లక్ష్యం మూలంగా అన్నంలో పురుగులు రావడం జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం ఆకలితో ఉన్న తమకు పురుగుల అన్నం వస్తున్న విషయాన్ని ఉపాధ్యాయులకు తెలిపిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆరోపించారు. గత పది రోజులుగా భోజనం బాగాలేదని విద్యార్థులు ఆరోపించారు. కార్మికులకు వత్తాసు పలుకుతున్న ఉపాధ్యాయుల తీరుపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి పురుగులు లేని పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు.

కొండాపూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన చంద్రయ్య



నవతెలంగాణ-కొండాపూర్

కొండాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.చంద్రయ్యను ఆకస్మికంగా బదిలీ చేశారు. దాంతో స్థానిక ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు హైదరాబాద్‌కు వెళ్లి మరీ తిరిగి ఆయన్నే కొండాపూర్ సీఐగా తెప్పించుకున్నారు. ఈ క్రమంలో శనివారం ఆయన తిరిగి ఇక్కడ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానన్నారు.

పేకాట స్థావరాలపై మెరుపు దాడులు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ఇబ్రహీంపూర్, రాఘవపూర్‌గ్రామాల్లో నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరాలపై శనివారం దాడులు జరిపారు. పేకాట ఆడుతున్న 15 మందిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా హద్నూర్ ఎస్ఐ రామునాయుడు మాట్లాడుతూ.. పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని అనంతారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఊర్మిళదేవి, సువర్చల, కృష్ణమూర్తి లకు శనివారం ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాల విద్యార్థులకు అందించిన ప్రోత్సాహం, సేవలను గుర్తు చేసుకున్నారు. కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, షరీఫ్, కమ్రొద్దీన్, హరీష్ కుమార్, పరిమళ,శోభ రాణిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ కుమార్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్.. రిమాండ్

- పది తులాల బంగారం, విదేశీ కరెన్సీ, బైక్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను పటా న్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రవీందర్‌రెడ్డి శనివారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్ పూర్ లింగమయ్య కాలనీకి చెందిన విన్నకతోట లిఖిత్ పవన్ కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 28న అరుణాచలం వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంట్లో దొంగతనం జరిగింది. బీరువాలోని బంగారం, వెండిని దుండుగులు దొంగలించారు. దాంతో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అమీన్ పూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకు న్నారు. ఐడీఏ బొల్లారానికి చెందిన యూపీవీఎస్ విండో ఫిట్టర్ రవి, పెయింటర్ సోమశేఖర్‌లు ఇద్దరు కలిసి ఈ దొంగతనానికి పాల్పడినట్టు డీఎస్పీ వివరించారు.వారి వద్ద నుంచి పది తులాల బంగారం, విదేశీ కరెన్సీ, బైక్ రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి, అమీన్ పూర్ సీఐ సదా నాగరాజు, క్రైమ్ సీఐ వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

భోజన విరామంలో ఉపాధ్యాయుల నిరసన.



నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ. 2013లో ప్రారంభమైన మోడల్ స్కూల్స్ నేటి వరకు ప్రభుత్వం బదిలీలు చేపట్టలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు సరియైన సర్వీస్ రూల్స్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, ప్రమోషన్లు లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. నెల నెల వేతనాలు సరైన సమయానికి రాకపోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు సాయి చరణ్, పీసీ దేశ్, శివకుమార్, సంజీవ్ కుమార్, శ్రీనివాస్, నరసింహ, స్రవంతి, రాజశ్రీ,రెహానా తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ సమరానికి సన్నద్ధం

- సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఎన్నికలు
- తేలని బీసీ కుల గణన...రిజర్వేషన్ల వాటా
- పంచాయతీల్లో పడకేసిన పరిపాలన
- 15వ ఆర్థిక సంఘం నిధురాక ఆర్నెళ్లు
- అందుకే ఎన్నికలకు వెళ్లేందుకు సర్కార్ యోచన
- ఓటర్ల జాబితాలు, ఇతర ఏర్పాట్లపై అధికారుల దృష్టి
- పల్లెల్లో ఆశావాహుల అడావుడి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సమరానికి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తుంది. బీసీ జనగనన, రిజర్వేషన్ల వాటా పెంపు విషయాలు ఇప్పట్లో తేలే పరిస్థితి లేదు. మరో పక్క గ్రామ పంచాయతీలకు పాలక వర్గాల్లేవు. ప్రత్యేక అధికారుల పాలన గాడి తప్పింది. పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆర్నెళ్లుగా ఆగిపోయాయి. మరి కొంత కాలం జాప్యం చేస్తే పంచాయతీల నిర్వహణ గాడితప్పి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశముంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని చూస్తుంది.

గ్రామ పంచాయతీలలో పాలక వర్గాల పదవి కాలం ముగిసి ఆర్నెళ్లు కావస్తుంది. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు లేకపోవడంతో పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం పేర్కొంటుంది. ఐదేళ్ల పదవి కాలం ముగిసే లోపే ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక వర్గాలను ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ అవసరాలు, సర్దుబాట్ల పేరిట ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయడం వల్ల కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1615 గ్రామ పంచాయతీలున్నాయి. మెదక్ జిల్లాలో 469, సంగారెడ్డి జిల్లాలో 647, సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిల్లో ఈ ఏడాది జనవరి 31తో పాలక వర్గాల పదవి కాలం ముగిసింది.

ఆర్నెళ్లుగా ప్రత్యేక పాలన

గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల ఐదేళ్ల పదవి కాలం ఈ ఏడాది జనవరి 31తో ముగిసింది. పదవి కాలం ముగిసేలోపే ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడి నెల కూడా గడవనందున వెనువెంటనే ఎన్నికలు జరపడం వీలు కాదని చెప్పి ప్రత్యేక పాలకు వెళ్లారు. ఏదైన బలమైన కారణాల రిత్యా ఎన్నికల్ని గడువు లోపు నిర్వహించపోతే ఆ తర్వాత ఆరు నెళ్లకు మించి వాయిదా వేయడం రాజ్యాంగపరంగా చిక్కులొచ్చే అవకాశముంది. ఆర్నెళ్లుగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని 1615 గ్రామ పంచాయతీల్లో ప్రజల బాధలు, సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదు. గ్రామాల్లో పారిశుద్యం, మంచినీరు, విద్యుత్, డ్రైయినేజీ, పథకాల అమలతో పాటు ఇతర సాధకబాధకాల్ని చూడాల్సిన సర్పంచ్‌లు లేకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఉన్నప్పటికీ వారు. కొన్ని పరిమితుల్లోనే పనిచేయగల్గుతున్నారు. ముఖ్యంగా నిధుల్లేకపోవడం, ప్రత్యేక అధికారులకు శాఖాపరమైన పనులుండడం, పంచాయతీ కార్యదర్శులు కనీసం వీధి లైట్ల నిర్వహణను కూడా చూడలేని పరిస్థితులున్నాయి.

ఆగిన 15వ ఆర్థిక సంఘం నిధులు

రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదేళ్లకోసారి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి. అలా క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తే అట్టి పంచాయతీలకు కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయి. రాష్ట్రంలో ఆర్నెళ్లుగా పంచాయతీల్లో పాలక వర్గాల్లేకపోవడంతో పంచాయతీలకు రావాల్సిన 15వ ఫైనాన్స్ కమిషన్ ఫండ్స్ ఆగిపోయాయి. పంచాయతీల్లో పరిపాలన వ్యవహారాలు, ప్రజలకు కల్పించాల్సిన సదుపాయాలకు కావాల్సిన నిధులు రాకపోవడంతో అధికారులు ఏ చిన్న పని కూడా చేయలేకపోతున్నారు. ఆగస్టు 1 నాటికి ప్రత్యేక పాలన విధించి ఆర్నెళ్లు అయితది. అంతలోపు ఎన్నికలు నిర్వహించాలి. అంటే కనీసం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పనుల్ని ఆగస్టు మొదటి వారంలోనే ప్రారంభించాలి. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఆగస్టు మొదటి వారంలోపు ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలని కోరారు. దీంతో సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఎన్నికలు జరగొచ్చంటున్నారు.

తేలని రిజర్వేషన్ల అంశం

స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. ముఖ్యంగా బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచడం కోసం బీసీ జనగనన చేస్తామని ప్రకటించింది. ప్రస్తుత రిజర్వేషన్లను పరిశీలిస్తే... 15 శాతం ఎస్సీలకు, 6 శాతం ఎస్టీలకు, 24 శాతం బీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో పాటు బీసీ, ఎస్సీ డిక్లరేషన్‌లో రిజర్వేషన్ల శాతాన్ని వారి జనాభా ప్రతిపాదికన పెంచుతామని హామీ ఇచ్చింది. స్థానిక సంస్థల్లో ఎస్సీలకు 18 శాతం, బీసీలకు 42 శాతం ప్రతినిధ్యం కల్పిస్తామని చెప్పింది. సుప్రీం కోర్టు గత ఎన్నికల సమయంలో పేర్కొన్న ప్రకారం... మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించడానికి వీల్లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు చేయాలంటే తమిళనాడు తరహాలో పార్లమెంట్ ద్వారా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ల శాతాన్ని చేర్చాల్సి ఉంటది. సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపాదికను నిర్ణయించడానికి అధికారికంగా బీసీ జనాభా లెక్కలు తీయడానికి ప్రత్యేకంగా బీసీ కమిషన్‌ను నియమించింది. పొరుగు రాష్ట్రాల్లో పర్యటించిన కమిషనర్ బీసీ జనాభా లెక్కలు ఖరారు చేసిన విదానాలపై అద్యయం చేసింది. ఇంతలో ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకే బీసీ కుల గనణను తెరమీదికి తెచ్చింది. అది కూడా సాధ్యపడే పరిస్థితిలేదు. ఉన్నంతలో జిల్లాలు, మండలాలను ప్రామాణికంగా తీసుకుని రిజర్వుడ్ స్థానాలు పోను జనరల్ కేటగిరిలో వీలైనంత ఎక్కువ మేరకు బీసీలకు సీట్లు కేటాయించి ముందుకెళ్లాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తుంది.

పల్లెల్లో ఎన్నికల సందడి

పంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరిగే అవకాశముండడంతో పల్లెల్లో సందడి నెలకొంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావాహులు ఇప్పటికే ప్రజల్ని మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే ఎవరు..? మారకపోతే ఎవరు..? పోటీ చేయాలనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు ఆశావాహులు పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆరు గ్యారంటీ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మరో పక్క బీఆర్ఎస్ సైతం ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని పంచాయతీల్లో గెల్వాలని చూస్తుంది. తాజా మాజీలు, కొత్త వ్యక్తులు పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు. అలాగే బీజేపీ కూడా మెదక్ ఎంపీగా గెల్చిన జోష్‌లో లోకల్ బాడీ ఎన్నికల్లోనూ పాగా వేయాలని చూస్తుంది.

రాష్ట్ర బడ్జెట్‌లో మెదక్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

- కేంద్రంలో మతోన్మాద విధానాలు రెట్టింపు అవుతున్నాయి
- కార్పొరేట్ శక్తులకు అండగా కేంద్రం వ్యవహరించడం సరైనది కాదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం చెప్పిన 6 గ్యారంటీ లు అమలు కోసం కృషి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శనివారం మెదక్ జిల్లా సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా జెండా ఆవిష్కరించి అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మెదక్ కు ప్రాధాన్యత బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలని కోరారు. ముఖ్యంగా మెదక్ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో అనేక మంది నిరుద్యోగ యువత హైదారాబాద్ వెళ్లి ఉపాధిపొందే దుస్థితి ఈ జిల్లాలో ఉందన్నారు. అనేక సందర్భాలలో ప్రభుత్వం చెప్పినట్లుగా 6 గ్యారంటీ లు ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతుబంధు ఇప్పటికే ఇవ్వాల్సి ఉన్నపటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లక్ష లోపు రుణమాఫీ చేసినప్పటికీ బ్యాంకులలో లోన్ మాఫీ కావాలంటే కొంత డబ్బులు కట్టాలి అనడం సరైనదికాదని పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం పాత పద్దతులలో పరిపాలన చేస్తుందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా మతాన్ని పెంచిపోషిస్తూ మతోన్మాదాన్ని రెచ్చకొడుతుందని గుర్తుచేశారు. 3వ సారి కచ్చితంగా 400 సీట్లు తీసుకొచ్చి పూర్తిగా రాజ్యాంగాన్ని మార్చేసి మనుధర్మని అమలు చేస్తామని బహిరంగంగా చెప్పిన ప్రజలు బీజేపీకి భూదిచెప్పరని ఆయన అన్నారు. దేశంలో పూర్తి స్థాయిలో ప్రజల శ్రేయసు ప్రకన పెట్టి కేవలం కార్పొరేట్ శక్తుల కోసం పరిపాలన చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు పూర్తిగా ప్రైవేటీకరణ చేయడంలోనే కనిపిస్తోందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను తొలగిస్తూ 4లేబర్ కోడ్ లను తేవడం కార్మిక పక్షాన బీజేపీ ప్రభుత్వంకు ఉన్నా చిత్తశుద్ధి తేలిపోయిందని, అందుకే కార్మిక వర్గం, ప్రజలు ఐక్యంగా బీజేపీ సీట్లు తగ్గించడంలో ప్రధాన భూమిక పోషించిందని గుర్తు చేశారు. దేశంలో గత 10 ఏండ్ల కాలంలో చేసిన ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేసే ధోరణిలోనే ప్రభుత్వం వ్యవహరించడం సరైనదికాదని వెంటనే వైఖరి మార్చుకోవాలని లేని పక్షంలో ప్రజలు త్వరలోనే రోడ్ల పైకి వచ్చి భుది చెప్తారన్నారు. పార్లమెంట్ బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపించారని 8మంది రాష్ట్రం నుండి ఎంపీ లుగా ఉన్న రాష్ట్రానికి ఏం ప్రయోజనం లేదన్నారు. కేంద్రం నుండి బడ్జెట్ రాష్ట్రానికి తీసుకురావాల్సిన బాధ్యత కూడా బీజేపీ ఎంపీ లకు లేదా అని ప్రశ్నించారు. బొగ్గు గనులను వేలం పాట పడాలని ప్రవేట్ శక్తులకు అప్పగించే మార్గంలో భాగమేనని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నర్సమ్మ, కె.మల్లేశం, బి.బస్వరాజు, ఏ.మహేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, డి.మల్లేశం, సంతోష్, భాగయ్య నాయకులు రేవంత్, జగన్, అజయ్, కమల, నాగమణి, యశోద, రాములు పాల్గొన్నారు.



కార్మికుల సంక్షేమం పట్టని కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లు

- కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి
- సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు మానిక్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోలేదని.. కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్ సవరించి నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మానిక్ డిమాం డ్ చేశారు. సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యకర్తల సమావేశాన్ని స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కేంద్రం బీజేపీ, రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వాలు 2024- 2025 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌ల్లో కార్మి కుల సంక్షేమం కోసం ఊసే లేదన్నారు. కోట్లాదిమంది సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారని.. కానీ వారికి కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ రెగ్యులరైజేషన్, ఉద్యోగ భద్రత, గృహ నిర్మాణం వంటి అంశాల గురించి ప్రస్తావనే తేలేదన్నారు. అంగన్వాడీ, ఆశా, మునిసిపల్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజన కార్మికులు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హ మాలీ, ఆటో తోపుడు బండ్ల, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల సంక్షేమం కోసం పట్టించుకోలేదన్నారు. వివిధ ప్రభుత్వ శాఖ ల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని.. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు.కార్మిక హక్కులను కాల రేస్తే.. వారిని ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చ రిం చారు. వివిధ కార్మిక విభాగాల నాయ కు లు అనురాధ, బసంతి, చంద్రకళ, శకుంతల, ఏసు, రాజు, నర్సింలు, అంజన్న సాయమ్మ జ్యోతి, వెంకటమ్మ పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

- అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది
- తనకు తెలియకుండా అత్తామామలు భూమిని విక్రయించడానికి చూస్తున్నారని బాధితురాలి ఆరోపణ





నవతెలంగాణ-చౌటకూర్

తనకు తెలియకుండా అత్తామామలు భూమిని విక్ర యించడానికి ప్రయత్నిస్తున్నారని.. ఆ భూ విక్రయానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఆపేయాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. అక్కడే ఉన్న రెవెన్యూ సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆమెను అడ్డుకున్నారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం జరిగింది. బాధితురాలి తెలిపిన వివరాల ప్రకారం..

చౌటకూర్ మండలం సరాఫ్‌పల్లి గ్రామానికి చెందిన దర్జీ మల్లేశం, దర్జీ లక్ష్మి దంపతులు. ఎనిమిదేండ్ల క్రితం మల్లేశం మృతి చెందగా.. కొడుకుతో కలిసి లక్ష్మి తన అత్తగారింటి వద్దనే ఉంటున్నది. అయితే గ్రామంలోని సర్వే నం.354/1/2లో గల 8 గుంటల 1/4 భూమిని తనకు తెలియకుండా తమ అత్తామామలు దర్జీ అనసూజ, లక్ష్మినారాయణ ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే శనివారం ఇతరుల పేరుమీద చేయడానికి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు. ఈ విషయం తెల్సుకున్న లక్ష్మి.. వెంటనే తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ ఆపేయాలని డిప్యూటీ తహసీల్దార్‌ను కోరింది. కాగా అది తమకు సంబంధం లేని విషయమని.. ఇంటి దగ్గరే దాని గురించి మాట్లాడుకుని రండి అంటూ డీటీ బది లిచ్చారు. దాంతో ఆమె వెంటనే తనతో తెచ్చుకుని పెట్రో ల్‌ను ఒంటిపై పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అప్రమత్తమైన రెవెన్యూ సిబ్బంది వెంటనే ఆమెను అడ్డు కోవడంతో పెనుప్రమాదం తప్పింది. తదనంతరం తమ సం తకాలు లేనిది ఆ భూమిని ఇతరుల పేర రిజిస్ట్రేషన్ చేయొ ద్దని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసింది.

డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- ఐఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్, సే నో టు డ్రగ్స్ కార్యక్రమం



నవతెలంగాణ-పటాన్‌చెరు

డ్రగ్స్ నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. పటాన్‌చెరులో శనివారం ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆంటి డ్రగ్స్, సే నో టూ డ్రగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ హాజరయ్యారు. యాంటీ డ్రగ్స్ పై కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను బల్మూరి వెంకట్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు గంజాయి, మత్తు పదార్థాలకు దూరం ఉండాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువతన వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమైన భద్రతను తీసుకుంటున్నదన్నారు. ప్రతీ కళాశాల, పాఠశాలల్లో మాదకద్రవ్యాలు సేవించకుండా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యా సంస్థల యజమాన్యం ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్కరు కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు, ఐఐటి చుక్కా రామయ్య గారి ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట, ఇష్టా విద్యా సంస్థల అకడమిక్ డీన్ ప్రేమ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ డి.రమేష్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ రంగంలో ప్రతి విద్యార్థి రాణించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

సైన్స్ రంగంలో ప్రతి విద్యార్థి కూడా రాణించాలని జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ రామస్వామి అన్నారు. శనివారం సకురా సైన్స్ పరీక్ష ప్రశ్నాపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులలో అన్వేషితకు దోహదం చేస్తుందని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన వారు జపాన్ దేశంలో ఉన్న అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీని చూస్తారన్నారు. వారు నిపుణత కలిగిన శాస్త్రవేత్తలను కలుస్తారని, వారితో అనేక విషయాలను పంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన వారు నవంబర్ 10 నుంచి 16 వరకు జపాన్ సందర్శన ఉంటుందని తెలిపారు. ఈ సకురా సైన్స్ పరీక్షలో మోడల్ స్కూల్ లచ్చపేట విద్యార్థిని సృజన రాష్ట్ర స్థాయికి ఎన్నికైందని తెలిపారు. ఎన్నికైన విద్యార్థి సృజనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, రిసోర్స్ పర్సన్స్ సాదత్‌అలీ, కోటేష్, విద్యార్థుల గైడ్ టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
ఆదివారం | 28 జులై 2024 | www.navatelangana.com

మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరిది..

నవతెలంగాణ-జోగిపేట



మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరి దని అందోల్ జోగిపేట మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ శంకరంపేట సురేందర్ గౌడ్ అన్నారు. వార్డు పరిధిలోని కాలనీ ప్రజలకు మొక్కలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహలు రాష్ట్రంలో హరిత విప్లవం కోసం ఎంతోగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలు మొక్కలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, కాంగ్రెస్ నాయకులు అనిల్‌కుమార్, రాజశేఖర్,శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాణిక్‌రావును పరామర్శించిన సెట్విన్ చైర్మన్

నవతెలంగాణ-జహీరాబాద్



హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావును తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డిలు శనివారం పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో మాట్లాడి.. ధైర్యం చెప్పారు. వారితోపాటు నాయకులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, పట్లోళ్ల అశ్విన్ పటేల్ ఉన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-జహీరాబాద్

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు ఆ సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జహీరాబాద్ సౌజన్యంతో మెడీవిజన్ కంటి హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జహీరాబాద్‌లోని టీఎన్జీవోస్ భవనంలో నేటి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి.. అవసరం ఉన్న వాళ్లకు ఆసుపత్రి వారు వారి వాహనంలోనే హైదరాబాద్ తీసుకెళ్ళి ఆపరేషన్లు సైతం చేస్తారన్నారు. మళ్లీ తీసుకువచ్చి గ్రామంలో వదిలి వెళ్తారరన్నారు. ప్రతీ ఒక్కరు తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ రాజేందర్ రావు, కోశాధికారి శ్రీ రమేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ భాస్వరాజ్ , మండల కార్య వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో 'అమ్మ కొరకు ఒక మొక్క'

నవతెలంగాణ-జహీరాబాద్



మచ్నూర్ గ్రామ శివర్‌లో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయంలో శనివారం అమ్మ కొరకు ఒక మొక్క(ప్లాంట్ ఫర్ మదర్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ.. జీవుల మనుగడకు ఆక్సిజన్ ఎంతో ముఖ్యమన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

జహీరాబాద్ రూరల్ సీఐగా హనుమంతు



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ రూరల్ సీఐ నైముద్దీన్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాద్ ఐజీ ఆఫీస్ నుంచి హనుమంతు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ మేరకు శనివారం రూరల్‌సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలు, నాయకులు శాంతి భద్రతలకు సహకరించాలని నూతన సీఐ హనుమంతు తెలిపారు. కాగా కేవలం 4 నెలలు మాత్రం విధులు నిర్వహించిన నైముద్దీన్.. బదిలీపై వెళ్లడం స్థానికంగా చర్చనీయాంశం అయింది.

మునిపల్లి తహసీల్దార్‌గా ఆశాజ్యోతి



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండల తహసీల్దార్‌గా ఆశాజ్యోతి శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన తెన్‌మొళి సంగారెడ్డి డివిజన్ డీఏఓగా బదిలీపై వెళ్లారు. కాగా ఆమె స్థానంలో వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి తహసీల్దార్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆశాజ్యోతికి కార్యాలయ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

బదిలీపై వెళ్లిన కార్యదర్శికి ఘన సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్


ఖలీల్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శిల్ప బదిలీపై మరో చోటుకు వెళ్తున్న విషయం విధితమే. ఆమె స్థానంలో ఝరా సంగం మండలం నుంచి అశోక్ కుమార్ ఇక్కడి వచ్చారు. ఈ నేపథ్యంలో వారిద్దరిని గ్రామస్తులు శాలువా, పూలమాల తో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, మానయ్య కృష్ణ, మల్లేష్, విట్టల్‌రెడ్డి, రాంరెడ్డి, బాలరాజ్ తదితరులున్నారు.

మున్సిపల్ దుకాణాలకు వేలంపాటలు పూర్తి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపాల్టీ దుకాణాలకు వేలంపాటను శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించా రు. కాంప్లెక్స్‌లోని 12 దుకాణాలకు 73 మంది టెండర్లు వేసి వేలం పాటలో పాల్గొన్నారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం ఒక్కో షాపుకు నెలసరి అద్దె రూ.10 వేలుగా నిర్ణయించారు. అంతకు తగ్గకుండా వేలంపాట ద్వారా 11 షాప్‌లకు 11 మంది షాపులను దక్కించుకోగా, 9వ నంబర్ దుకాణానికి వేలంపాట దారులు హాజరుకాకపోవడంతో ఆ షాప్ వేలంను అధికారులు వాయిదా వేశారు. ఈ దుకాణ సముదాయాలకు నిర్వహించిన వేలంపాట ద్వారా మున్సిపాలిటీకి రూ.1,24,200ల ఆదాయం వచ్చిందని కమిషనర్ తిరుపతి తెలిపారు. వేలంపాట ద్వారా దుకాణాలను దక్కించుకున్న వారికి మూడేళ్ల పాటు కాలపరిమితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకురి శంకర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలతో నీరు కలుషితం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారంలో స్థానికంగా గల రక్షిత మంచినీటి సరఫరాకి సంబంధించిన వాటర్ ట్యాంక్ నీటి పంపిణీలో లీకేజీలు కారణంగా నీరు కలుషితమైపోతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఈ క్రమంలోనే శనివారం వాటర్ ట్యాంక్ సమీపంలో నీరు లీకేజీ అవుతూ కలుషితంగా మారిన పరిస్థితి కనిపించిందంటూ స్థానిక యువ నేత వడ్ల జీతాచారి తెలిపారు. కాబట్టి పంచాయతీ అధికార యంత్రాంగం వెంటనే తగిన చర్యలు తీసుకుని.. నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

బోనమెత్తిన ఎస్వీఆర్ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని తాటిపల్లి పాఠశాల మరియు బుదేరా ఎస్వీఆర్ పాఠశాలలో ఆషాడం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, సిబ్బంది సాంప్రదాయ దుస్తుల్లో పాఠశా లకు వచ్చి బోనాలను తయారుచేసి అమ్మవారికి సమర్పించారు. విద్యార్థులు పోతురాజులు వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటిపల్లి మల్లేశం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి



నవతెలంగాణ-మనూర్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం అన్నారు. మనూర్ మండల కేంద్రంలోని యస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ కార్యకర్తల సమావే శాన్ని మండలాధ్యక్షులు ఈశ్వరప్ప ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత రేషన్, విశ్వకర్మ యోజన, వీధి లైట్లు వంటి పథకాలు గురించి ప్రజలకు తెలియ జేయాలన్నారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ రూ.8 వేల కోట్లు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల బాధ్యులు కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమీక్షించినా..
మారని తీరు



మంత్రి సమీక్షించి 100 రోజులవుతున్నా ముందుకు సాగని పనులు

- పూర్తి కానీ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు
- మరమ్మతుకు నోచుకోని సర్వీస్ రోడ్డు
- మోకాల్లోతు గుంతల్లోనే ప్రయాణాలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్, కర్ణాటక, మహారాష్ట్రలను కలుపుతూ జాతీయ రహదారి 69పై చేపడుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఏండ్ల తరబడి పనులు కొనసాగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నింటిపై జహీరాబాద్ మున్సిపల్ సమావేశం మందిరంలో 100 రోజుల క్రితం సమీక్ష నిర్వహించారు. ఆర్అండ్‌బి శాఖ అధికారులతో మాట్లాడి.. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు, కాంట్రాక్టర్‌ను సైతం మంత్రి ఆదేశించారు. ఆ సమీక్ష వందరోజులు పూర్తయినప్పటికీ బ్రిడ్జి పనులు ప్రారంభించలేదు. బ్రిడ్జి పక్క నుంచి వేసిన సర్వీస్ రోడ్డుపై గల మోకాల్లోతు గుంతల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదు. దాంతో మంత్రి సమీక్షించినా తమకు సమస్యలు తప్పట్లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.

కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వేల సంఖ్యలో ప్రతీనిత్యం ఈ రోడ్డుగుండానే రాకపోకలు సాగిస్తుంటాయి. అంతేకాకుండా చిరాకుపల్లి, ధనసిరి కొత్తూరు, నేలకల్, మొగుడంపల్లి మండలాలకు వెళ్లాలన్నా ఇదే రోడ్డు గుండా ప్రయాణించాలి. దాంతో ఈ గుంగల రోడ్లపై వాహనదారులతో పాటు పాదచారులు కూడా నరకయాతన పడుతున్నారు. పైపెచ్చు 30 నిమిషాలకు ఒకసారి ట్రైన్ కోసం గేట్లు పడుతుండడంతో.. గుంతల్లో వాహనాలు నిలపలేక నానా అవస్థలు పడుతున్నారు.15 రోజులుగా ఎడతెరిపి లేకుండా ముసురు పడుతుండడంతో రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి. .వాహనదారులు ప్రమాదాల బారిన సైతం పడుతున్నారు.

కాగా రూ.90 కోట్లతో బ్రిడ్జిలు నిర్మించేందుకు నాడు అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. అందులో కేంద్ర ప్రభుత్వం వాటా ఇప్పటికే చెల్లించగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటా మాత్రమే మిగిలి ఉన్నది. గతంలో నాటి మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఫరీద్ సమక్షంలో తరచూ సమీక్షలు నిర్వహించి పనులు ప్రారంభించేందుకు చొరవ చూపారు. బ్రిడ్జి నిర్మాణానికి మొత్తం రూ.39 కోట్లతో కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ కూడా జరిగింది. నాటి మంత్రి హరీశ్‌రావు హామీ మేరకు 80శాతం పనులను కాంట్రాక్టర్ పూర్తి చేశారు. అయితే కాంట్రాక్టర్‌కు నేటికీ సుమారు రూ.24 కోట్ల బిల్లులు మాత్రమే చెల్లించారు. మరో రూ.15 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు. మంత్రి సమీక్షలు నిర్వహించి అధికారులు ఆదేశించినప్పటికీ పనులను ప్రారంభించకపోవడంతో స్థానికంగా ఇది చర్చనీయాంశంగా మారింది.

నిధులు విడుదల కాగానే పనులు పూర్తి చేస్తాం

- నర్సింలు, ఆర్అండ్‌బి అధికారి

పనులు 80 శాతం పూర్తయ్యాయి. కాంట్రాక్టర్‌కు రూ.15 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నా. మూడు కోట్ల విలువ గల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. మంత్రి సమీక్షించి పలు దఫాలుగా కాంట్రాక్టర్‌తో చర్చలు కూడా జరిపారు. నిధులు విడుదలైన వెంటనే పనులు పూర్తి చేస్తాం.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- పటాన్‌చెరు ఎస్సీ కాలేజీ హాస్టల్‌లో బోర్ వేసి నీళ్ల సమస్యను తీర్చాలి
- హాస్టల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో హాస్టళ్లలో సర్వేలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ.2500, కాస్మోటిక్ చార్జీలు రూ. 250, కాలేజ్ హాస్టల్ విద్యార్థులకు ప్యాకెట్ మనీ రూ. 1000 పెంచి వెంటనే అమలు చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పటాన్‌చెరులోని ఎస్సీ కాలే జ్ హాస్టల్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. నిత్యవసర సరుకుల ధరలు రోజు రోజుకు పెద్ద ఎత్తున పెరుగుతుంటే విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు మాత్రం పెంచడం లేదన్నారు. పేరుకే సంక్షేమం తప్ప ఆచరణలో సమస్యలతో సంక్షేమ హాస్టళ్లు స్వాగతం పలుకుతున్నాయన్నారు. సొంత భవనాలు లేవు, ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు వెంటనే పెంచాలని, ప్రైవేట్ భవనాలు హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలు పునర్నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

3 నెలలుగా నీళ్ల లేక విద్యార్థులకు ఇబ్బందులు..

పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలోని ఎస్సీ కాలేజ్ హాస్టల్‌లో ఉన్న బోర్ పూర్తిగా చెడిపోవడంతో గత మూడు నెలలుగా తాగుకు, వంటలకు, స్నానాలకు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ వాపోయారు. ఇతర ఇండ్ల వద్ద నుండి నీళ్ల అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. హాస్టల్‌కు వెంటనే కొత్త బోరు వేసి నీళ్ల సమస్యను పరిష్కారం చేయాలని, హాస్టల్స్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎస్సీ హాస్టల్ భవనం శిథిలావస్తకు చేరుకొని కూలిపోవడంతో గత అనేక ఏండ్ల నుంచి అడ్మిషన్స్ తీసుకోవడం లేదన్నారు. పదో తరగతి లోపు విద్యార్థులు హాస్టల్ ను వెంటనే ప్రారంభించాలని, నూతన భవనానికి నిధులు కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పటాన్‌చెరు డివిజన్ నాయకులు నాగేశ్వరరావు, కెవిపిఎస్ పటాన్‌చెరు నియోజకవర్గం బాధ్యులు జయ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, నాయకులు చంద్ర చరణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంటోనీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు కళాశాల ఆడిటోరియంలో ఆరోగ్య సంరక్షణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అకాడమిక్ డైరెక్టర్ ఈదర విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ లలిత డాక్టర్ అల్పికాకి, ఫారాజ్ జిషాన్, మేనేజ్మెంట్ కన్సల్టెంట్ కళాశాల ప్రిన్సిపల్ జవహర్ అకాడమిక్ కౌన్సిలర్ డాక్టర్ కృష్ణకుమారి హాజరై మాట్లాడారు. పీసీఓఎస్, పీసీఓడీ, సర్వికల్ క్యాన్సర్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినిలు అడిగిన సందేహాలకు డాక్టర్లు సమాధానాలు ఇచ్చారు.

రక్త దానం..ప్రాణదానం



నవతెలంగాణ-పటాన్‌చెరు

స్నేహితుడి వర్ధంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పెద్ద కుమారుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా.. పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన జీఎంఆర్ యువసేన సభ్యుడు రామిడి సాయి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులతో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన జీఎంఆర్ యువసేన సభ్యులు, విష్ణు స్నేహితులు సుమారు వందమంది రక్తదానం చేశారు. పిన్నవయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా అందరి మన్ననలు పొంది, యువ నాయకుడిగా ఎదుగుతున్న క్రమంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని పలువురు పేర్కొన్నారు. విష్ణు స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు యువసేన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం విక్రం రెడ్డి, లక్ష్మణ్, గోపాల్, జంగారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

14 గంటల పని విధానం ఆలోచన విరమించుకోవాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-సదాశివపేట



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఐటీ రంగంలో 14 గంటలు పని విధానం అమలు చేసే ఆలోచనను తక్షణమే విరమి ంచుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సదాశివపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవ లంబిస్తున్నదన్నారు. కార్మిక చట్టాలను మొత్తం మార్చి పెట్టుబడదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేసిందన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగంలో 14 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఆలోచన చేయడం దుర్మార్గమన్నారు. ఒక కార్మికుడు 14 గంటల పని చేస్తే వారి ఆయుష్షు ప్రమాణం గానీ, వారి వ్యక్తిగత జీవితంలో గానీ అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి 14 గంటల పని విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావొద్దన్నారు. 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలన్నారు. అందుకోసం పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దశరథ్, రమేష్, శేఖర్ ,సంజీవులు, బసవరాజ్, నర్సింలు, మల్లేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) బస్తీబాట



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ప్రజల ఇబ్బందులను, సమస్యలను తెలుసుకునేందుకు.. వాటిని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రేపటి(సోమవారం) నుంచి బస్తీబాట కార్యక్రమం చేపట్టనున్నట్టు పార్టీ జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ తెలిపారు. శ్రమిక్‌భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో రోడ్లు, మురికి కాలువలు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వంటి అనేక రకాల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. అయినప్పటికీ వారిని పట్టించుకునే నాతుడే లేడన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలు వెలికి తీసి ప్రభుత్వం, అధికారులు దృష్టికి తెచ్చేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని.. ప్రజా సమస్యలను తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సలీమొద్దీన్, నరేష్, ముత్తటీర్ రాజు, రాజేష్ ఫాహీం తదితరులు ఉన్నారు.

పలు గ్రామాల్లో నేడు బోనాలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల, అలీనగర్, జిన్నారంతో పాటు మంగంపేట తదితర గ్రామాల్లో నేడు(ఆదివారం) బోనాల పండగ నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అండగా ఉంటాం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా అండగా ఉంటామని సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ మండలం బూచినెల్లీ గ్రామానికి చెందిన నాగన్న లివర్ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. చికిత్స నిమిత్తం లక్ష రూపాయలు ఖర్చు వస్తుందని వైద్యులు ఆయనకు తెలిపారు. దాంతో ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి.. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా నాగన్న కుటుంబ సభ్యులు గిరిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

హాస్టల్ బిల్డింగ్‌పై నుంచి పడి విద్యార్థినికి గాయాలు

- సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-సంగారెడ్డి



గురుకుల హాస్టల్ బిల్డింగ్‌పై నుంచి కింద పడడంతో ఓ విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో శనివారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. న్యాల్కల్ మండలం బసంతపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని అర్చన ముత్తంగిలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. అయితే ఆ విద్యార్థిని శనివారం ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి పడింది. దాంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

కాగా చికిత్స పొందుతున్న విద్యార్థిని అర్చనను కేవీపీఎస్ బృందం కలిసి పరామర్శించారు. వైద్యులను చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లా డుతూ.. అర్చనకు వెన్నుముకకు గాయం అయిందని.. మెరుగైన వైద్యం డిమాండ్ చేశారు. వైద్యానికి ఖర్చు ప్రభుత్వం పూర్తిగా భరించాలని కోరారు. కోలుకునేంతవరకు ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందించా లన్నారు.కార్యక్ర మంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆషాడ మాస గోరింటాకు వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళా మణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారందరికి మహిళా సంఘం వారు గోరింటాకు సమకూర్చారు. గోరింటాకు వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. గౌరీదేవికి ఇష్టమైన గోరింటాకు పెట్టుకుంటే అమ్మవారి అనుగ్రహం కలుగుతుందనేది ఆధ్యాత్మిక చింతన.. శాస్త్రీయంగా చూస్తే ఆషాడంలో వర్షాల వల్ల సోకే అంటూ వ్యాధులు సోకకుండా గోరింటాకు నివారిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చర్మ రోగాలు గాయాలు తగ్గుతాయి. పారాణి పెట్టుకోవడం వల్ల పాదాలు పగలవు.. ఇలాంటి అనేకమైన ప్రయోజనాలు ఉన్నందున ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆచారం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు మారంవార్ కల్పన, ప్రధాన కార్యదర్శి మ్యాడం పద్మ మరియు ప్రధాన సలహాదారు బెజుగం ప్రమీల, నవనీత, సుప్రియ, లత , వీరమని కార్యవర్గ సభ్యులు.. ముఖ్య ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు బెజుగం రాజ్ గోపాల్ గారు మరియు ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణ సీఐగా శివలింగం బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణ సీఐగా శివలింగం బాధ్యతలు చేపట్టారు. శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక సీఐ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా సీఐకి ఎస్సై కాశీనాథ్, స్థానిక సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సీఐ తెలిపారు. తదనంతరం జిల్లా ఎస్పీని కలిసేందుకు వెళ్లారు.

30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మనోహరాబాద్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జిల్లాలోని పంచాయతీ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐటీయూ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ సూచించారు. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలో కార్మికులతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నంబర్ 21ని సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే కేటగిరిలను కొనసాగించిజీవో నంబర్ 60 ప్రకారం కేటగిరిల వారిగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు సవరించి పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చూశారు. అలాగే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆసిఫ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అంజయ్య, స్వామి, బాలమణి, శోభ, సునిత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ 2024ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

మెదక్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఫ్లాగిషిప్ ప్రోగ్రామ్ ఇంటింటా ఇన్నోవేటర్-2024 ఆరవ ఎడిషను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తెలిపారు. ఇంటింటా ఇన్నోవేటర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాని సూచించారు. ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలు అన్నింటికి ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుందన్నారు. దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 పంపించాలన్నారు. ఆగస్టు 3వ తేదిలోగా పూర్తి వివరాలు పంపించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బదిలీ అయినా ఎందుకు వస్తున్నావు

- కూచారం కార్యదర్శిపై ప్రజల ఆగ్రహం
- ప్రజలకు అందుబాటులో లేనప్పుడు ఎందుకు ఇక్కడ ఉండడం
- పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు కనీస మర్యాదలేదు

నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజలకు సకాలంలో పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కార్యదర్శి ఇక్కడ ఎందుకు ఉండడమని గ్రామ ప్రజలు నాయకులు కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో శనివారం ఉదయం జరిగింది. వివరాల ప్రకారం కూచారం గ్రామపంచాయతీలో వేణుగపాల్‌రెడ్డి కార్యదర్శిగా విధులు కొనసాగిస్తున్నారు. కాగా కార్యదర్శి ప్రజలకు అందుబాటులో ఉండకుండా వారికి సకాలంలో పనులు చేయడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం పంచాయతీ కార్యాలయానికి వెళ్లిన నాయకులు కరుణాకర్, ప్రజలకు కార్యదర్శి అందుబాటులో లేకపోవడం ఇంకా కార్యాలయానికి కనీసం తాళం కూడా తీయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శి ఇక్కడ ఏమైనా డబ్బులు వచ్చే పనులుంటే మాత్రం త్వరగా వస్తాడని లేదంటే రాడని ప్రజలు నాయకులు ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీసం మర్యాద కూడా ఇవ్వడంలేదని అతని ముందు కేవలం రెండు కుర్చీలు మాత్రమే వేసుకుని ఉంటాడని పనులకోసం వచ్చిన వారు నిలబడాలని ఆయన దొరలాగా వ్యవహరిస్తున్నట్టు వారు ఆరోపించారు. కార్యదర్శిగా ఉన్న వేణుగోపాల్‌రెడ్డి కూచారం నుంచి బదిలీ అయినప్పటికి ఇంకా ఎందుకు వస్తున్నావని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సకాలంలో పనులు చేయని కార్యదర్శి ఇక్కడ ఉండకూడదని నాయకులు కరుణాకర్, ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజలంతా ఒక్కసారిగా కార్యలయానికి



చేరుకుని కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఇంటి పర్మిషన్‌లను కూడా కొంత మందికి అనుమతులను ఇచ్చాడని కరుణాకర్ ఆరోపించారు. దాంతో కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి డాక్యుమెంట్లు ఉన్న వారికి మాత్రమే పర్మిషన్‌లను ఇచ్చామని ఆఫ్‌లైన్ ఎక్కడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. అక్రమంగా ఇస్తే తనకు చూపాలని ఆయన సూచించారు.

తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తపాల ఉద్యోగులు ఇంటింటికి సేవలందించాలి
సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పి త్రిపాఠి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

గ్రామాలలో ప్రతి ఒక్కరు తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్‌పి త్రిపాటి అన్నారు. మండల పరిధిలోని బుజరాన్ పల్లి గ్రామంలో తపాలా సేవల సమీకృత సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులకు తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలు గురించి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లలకు వరం లాంటిది అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్ పి ఎల్, ఐ పి ఎల్, ఐ ఆర్ డి, ఎస్ బి, తదితర పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ శ్రీనివాస్ శంకర్ ఎస్ పి ఎం రఘు మాజీ సర్పంచ్ విట్టల్ తపాలా శాఖ ఉద్యోగులు మానయ్య గంగారాం విజయ్ కుమార్ రాఘవేందర్ నెహ్రూ బీరప్ప నిరంజన్ సవిత కృష్ణవేణి అనంతం గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో మహంకాళి మాత కళ్యాణం

నవతెలంగాణ-రామాయంపేట



ఆషాడ మాసం ఉత్సవాలలో భాగంగా శనివారం మహంకాళి మాత కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. రామాయంపేట మండల కేంద్రంలోని మహంకాళి మాత దేవాలయంలో ఆషాడం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఆషాడమాసం ఉత్సవాల్లో రెండో రోజు మహంకాళి మాత కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో బోనాల ప్రదర్శన, తొట్టెల ఊరేగింపు, మహంకాళి జాతర ఉత్సవ కార్యక్రమాలు జరుగుతాయి.

విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడమే లక్ష్యం

నవతెలంగాణ-పాపన్నపేట



విద్యార్థులలోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్ వెల్లడించారు. మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సైన్స్ ఆక్టివిటీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కృత్యాధార పద్ధతులలో మెలుకువలు నేర్పినట్టు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటేష్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

ఓడిఎఫ్ ప్రత్యేక గ్రామసభ

నవతెలంగాణ-చిన్న శంకరంపేట



కలెక్టర్ ఆదేశాల మేరకు ఓడిఎఫ్ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓపెన్ డిపెండ్ ఆన్ ఫ్రీ గురించి ఎంపీడీవో దామోదర్ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటికి ఐదు మొక్కలు చొప్పున నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటడం వలన ఆక్సిజన్‌తో పాటు భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగమని తెలిపారు.

పదవులు శాశ్వతం కాదు.. పనులే శాశ్వతం

మాజీ ఎంపీటీసీ ఆరట్ల ఎల్లయ్య



నవతెలంగాణ-కొల్చారం

రాజకీయ జీవితంలో పదవులు శాశ్వతం కాదని చేసిన పనులే చిరస్థాయిగా నిలుస్తాయని మాజీ ఎంపీటీసీ ఆరట్ల ఎల్లయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పైతర, కోనాపూర్, తుక్కాపూర్ గ్రామల ఎంపీటీసీగా గత ఐదేళ్లుగా పనిచేశానని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో గత ఆరు నెలలుగా స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుండటంతో గ్రామాలు కుంటుపడిపోతున్నాయని ఆరోపించారు. ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు తప్పనిసరి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తమను ప్రజలు ఆదరిస్తే మరోసారి సేవ చేసే భాగ్యం కలుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ముమ్మరంగా పంటల వివరాల సేకరణ

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



మండల పరిధిలోని 30 గ్రామాలలో పది గ్రామాలకు ఒక్కరి చొప్పున రైతులు పండిస్తున్న పంటలు వివరాలను వ్యవసాయ అధికారులు స్వాతి సుభాష్‌లు సేకరిస్తున్నారు. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ ఉత్తులుర్ బద్దారం కమలాపురం బూరుగుపల్లి గ్రామాలలో వ్యవసాయ అధికారులు రైతులు తమ పంట పొలాలలో ఏ రకమైన పంటలు పండిస్తున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.. రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. మరో రెండు రోజులో పంట వివరాలు పూర్తి చేస్తామన్నారు.

గజ గట్లపల్లిలో ప్రత్యేక గ్రామసభ

నవతెలంగాణ- చిన్న శంకరంపేట.



మండల పరిధిలోని గజగట్లపల్లి గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రవీణ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఓడిఎఫ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోఉపాధ్యాయులు గాలయ్య, అంగన్వాడి టీచర్లు వసంత, స్వప్న, ఆశా వర్కర్ రాజమణి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత బస్సు పాసుల కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట



విద్యార్థులకు అందించే ఉచిత బస్సు పాసుల కోసం శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్ర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నుంచి ఆర్టీసీ సిబ్బంది దరఖాస్తులు స్వీకరించారు. వీరికి రెండు రోజుల్లో ఈ ఉచిత బస్ పాస్‌లను అందించనున్నట్లు ఆర్టిసి అధికారులు వైద్యనాథ్ సాయి కుమార్ తెలిపారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా మిగిలిన విద్యార్థులు ఉంటే తమకు దరఖాస్తు అందిస్తే పాసులు అందించేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

ఏఎన్ఎం బదిలీ ఘనంగా సన్మానం

నవతెలంగాణ- చిన్న శంకరంపేట.



కొరివిపల్లి ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ నుంచి ఏఎన్ఎం మంజుల మడూరు గ్రామ ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్‌కు బదిలీ కావడంతో ఆమెను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం మంజుల మాట్లాడుతూ గత పది సంవత్సరాల నడి గజగట్లపల్లి టీ మాందాపూర్ కొరివి పల్లి గ్రామ హెల్త్ సెంటర్లో పనిచేశానని తెలిపారు.

ధరణి పెండింగ్ కేసులు పరిష్కరించాలి

- ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, పశువద్యశాలను తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలోని ధరణి పెండింగ్ ఫైళ్లను ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను సంబంధిత సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో భోజన ఏర్పాట్లను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా మారి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు. విద్యార్థులను గణితంలో వివిధ ప్రశ్నలు అడుగుతూ సమాధానం రాబట్టారు. విద్యార్థులు చాలా ఉత్సవంగా ఉన్నారని బాగా చదువుతున్నారని విద్యార్థుల్ని ఉపాధ్యాయుని అభినందించారు. వాడలన్నీ తిరుగుతూ జీరో విద్యుత్ బిల్లు, గ్యాస్ సబ్సిడీ పొందుతున్న లబ్ధిదారులను ప్రశ్నించారు. జీరో కరెంటు బిల్లు గ్యాస్ సబ్సిడీ పొందుతున్న లబ్ధిదారులతో వివరాలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మాసాయిపేట మండలంలో ధరణిలో పెండింగ్ కేసులు పూర్తి చేయాలన్నారు. భూ రిజిస్ట్రేషన్ ల కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి సమయం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలన్నారు ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్న వారికి వారి సమస్యలపై లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని అధికారులను సూచించారు. అంగన్వాడీలో పౌష్టికాహారం భోజనం అందించాలన్నారు. అంగన్వాడీల ఉన్న వంటగదిని పరిశీలించారు. తానే స్వయంగా విద్యార్థులకు గణితం పాఠాలు బోధిస్తూ గణితంలో ఉన్న మెలకువలను విద్యార్థులకు వివరించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు తహశీల్దార్ జ్ఞానజ్యోతి పంచాయతీ సెక్రెటరీ రాణమ్మ పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామస్తులు ఉన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం అందించేదే డయల్ 100 వ్యవస్థ

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ఆపదలో అపన్న హస్తం అందించేదే డయల్ 100 వ్యవస్థ అని, శాంతి భద్రతలు కాపాడడంలో బ్లూ కోట్స్ సిబ్బంది ముందుండాలని డయల్ 100 కాల్స్ పై స్పందించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న బ్లూ కోట్స్ ,పెట్రో కార్ సిబ్బందికి డయల్ 100 కాల్స్ విధులను గురించి వివరించారు. పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని. 100 నెంబర్‌తో కంట్రోల్ రూమ్‌ను అందుబాటులోకి తీసుకొని 100 విధానానికి మరింత సాంకేతిక పరిజ్ఞానం, పాదర్శకత, జవాబుదారీతనం జోడిస్తూ డయల్ 100' వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రతి ఫోన్ కాల్‌ను రికార్డు చేసే ఇక్కడి సిబ్బంది ఆ సమస్య పరిష్కారమయ్యాకే దాన్ని క్లోజ్ చేసే విధానంపై అనునిత్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల ధన, మాన, ప్రాణ, రక్షణను కాపాడాల్సిన బాధ్యత పోలీస్ వ్యవస్థపై ఉందన్నారు. నేరాలను అరికట్టడంలో పోలీస్ వ్యవస్థలో కూడా మార్పులు రావాలని కోరారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు బ్లూ కోట్స్ సిబ్బంది అత్యవసర పరిస్థితిలో ఉన్నా సంబంధిత ప్రదేశాలకు వెళ్లి బాధితులకు సహాయం చేయాలన్నారు. సమస్య పెద్దదిగా ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు జిల్లాలో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేసి అక్కడ నుంచి100 కాల్స్ నీ మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారణ కోసం చర్యలు

- వారంలో రెండు రోజులు సంత
- రెడీమేడ్ మరుగుదొడ్ల ఏర్పాటుకు కృషి
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
- మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో ఈ మధ్యకాలంలో కుక్కల బెడద అధికమవుతున్నందున నివారణ కోసం చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 3 వ వార్డు కౌన్సిలర్ ఇస్రాత్ సిద్దిఖ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో కుక్కల బెడదతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కుక్కలతో పలువురికి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని ఈ నేపథ్యంలో కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మరో కౌన్సిలర్ సరిత ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కుక్కలతో పాటు కోతుల బెడద కూడా తీవ్రంగా ఉందని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ కుక్కల, బెడద కోతుల నివారణకు నర్సాపూర్ సమీపంలో గల రాయరవు చెరువు స్థలంలో కుక్కలకు షెడ్డు ఏర్పాటు చేసి వాటి నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. కోతుల బెడద, కుక్కల బెడద నివారణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు నివేదికను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నర్సాపూర్ పట్టణంలో కూరగాయల సంతను వేరేచోటకు మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతకుముందు పాత సంత జరిగే స్థలం గాంధీ విగ్రహం నుంచి కొత్తగా జరగనున్న మంగళవారం నిర్వహించే సంతను పోస్ట్ ఆఫీస్ వరకు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా శుక్రవారం జరిగే సంతను గాంధీ విగ్రహం నుంచి ఇండియా బ్యాంక్ వరకు నిర్వహించాలని, ఈ సమావేశంలో నర్సాపూర్ పట్టణంలో రెండు రోజులు సంత నిర్వహించాలని కౌన్సిల్ ఆమోదంతో తీర్మానించారు. అదేవిధంగా పట్టణంలోని బస్టాండ్ కోమటికుంట వద్దన్న మరుగుదొడ్లను నిర్మించి చాలా రోజులు కావడంతో త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. అదేవిధంగా నర్సాపూర్ ధర్మశాల వద్ద, కూరగాయల మార్కెట్ వద్ద, పోస్ట్ ఆఫీస్ వద్ద రెడీమేడ్ మూత్రశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. నర్సాపూర్‌లో ఆదివారం సోమవారం రెండు రోజులపాటు జరిగే బోనాల జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మున్సిపల్ కమిషనర్ జైతురాం నాయక్, విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్, కౌన్సిలర్లు సంఘసాని సురేష్, పంబల్ల రామచందర్, పంబల్ల లలిత బిక్షపతి, సిద్ధిఖ, సరిత ఆంజనేయులు గౌడ్, లక్ష్మీ నగేష్, సునీత బాల్రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

వార్డులో సమస్యలు పరిశీలించిన చైర్మన్

నవతెలంగాణ-రామాయంపేట

గత నాలుగు రోజుల కురుస్తున్న వర్షాలతో మూడో వార్డులో మురికి కాలువలు పొంగిపోర్లాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ శనివారం మూడో వార్డులో పర్యటించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇళ్ల మధ్య మురికి నీరు చేరి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిశీలించారు. డ్రైనేజ్‌లలో నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని, డ్రైనేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్



చైర్మన్ భాదే చంద్రం, బీఆర్ఎస్ నాయకులు పుట్టి యాదగిరితో పాటు పలువురు ఉన్నారు.

మట్టి రోడ్డుపై నాట్లు వేసి తాండావాసుల నిరసన

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



మెదక్ జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల కూత వేటు దూరంలో ఉన్న ఓ తండాకు మట్టి రోడ్డు పై రాకపోకలకు ఇబ్బందులు కావడంతో మట్టి రోడ్డుపై వరి నాట్లు వేసి తండావాసులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని కొచ్చేరువు తండాకు గత కొన్ని సంవత్సరాలుగా మట్టి రోడ్డుపైనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ తండాకు ఇరువైపులా ప్రధాన రహదారికి సుమారు 3 కిలోమీటర్ల దూరం ఉంటుందని, గత కొన్నేళ్ళుగా తండాకు మట్టి దారి దిక్కు అయిందన్నారు. వానకాలంలో బురదమయంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నామని, గర్భిణీల కోసం అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌కు సమాచారం అందించిన తండాకు రావడంలేదన్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తాండవాసులు రెడ్యా, భాస్కర్, గోపాల్, గణేష్, ఉమ్లా జవహర్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

కీడాకారులు జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రాధా కిషన్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, మంచి శిక్షణతో జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ అన్నారు. శనివారం మెదక్ వెస్లీ పాఠశాలలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (యస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్స్, వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వహించిన సమావేశానికి విద్యా శాఖాధికారి రాధాకిషన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులకు లోటులేదని, నైపుణ్యంతో కూడిన సరైన శిక్షణ అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటగలుగుతారన్నారు. అందుకు వ్యాయామ ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి, జోనల్ స్థాయిలో క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మానసిక పరిపక్వతతో పాటు శారీరక ఎదుగుదల క్రీడల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అనంతరం యస్.జి.ఎఫ్. మెదక్ జిల్లా కార్యదర్శి రమేష్ గంగాల మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో మండల స్థాయి క్రీడలను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసేవిధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు నాగరాజు, శ్రీనివాస రావు, మాధవరెడ్డి, మధుసూదన్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, వినోద్, నరేష్, మహిపాల్, రమేష్, శారద, సుజాత, శ్వేత, శిల్ప, మంజులత, ఆశోక్ తో పాటు జిల్లాలోని అన్ని మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలి







నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పెద్ద శంకరంపేట పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని పెద్ద శంకరంపేట మండల ప్రత్యేక అధికారి హరికృష్ణ అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయించాలని ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీ ఓ విటల్ రెడ్డి ఈవో వెంకట్ రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని చిన్న చింతకుంట గ్రామంలో శానిటేషన్ స్పెషల్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో భాగంగా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధులత, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, ఎంపీ ఓ వైద్యం శ్రీనివాస్, ఏపీఓ అంజిరెడ్డి, ఎపిఎం గౌరీ శంకర్, ఈసీ ముజీబ్ ఖురేషి, టిఏ దీపిక, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు ఉన్నారు.

నవతెలంగాణ-చేగుంట

ఈ వర్షాకాల సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తుండాలని మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మాజీ పేర్కొన్నారు. చేగుంట మండలం జైత్రం తండాలో గ్రామసభకు స్థానిక ఎంపీడీవో చెన్నారెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విష జ్వరాలు, డెంగ్యూ, అలాగే వాటర్‌తో మలేరియా, తదితర వ్యాధులు ఈ వర్షాకాలంలోనే ఎక్కువగా ప్రభలుతాయని,



ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఎపిఓ శ్వేత ఏర్పాటుచేసిన వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రశాంత్, పంచాయతీ సెక్రటరీ ఎల్లం, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మాజీ ఎంపిటిసి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామ పరిశుభ్రతకు అందరు బాధ్యత ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రానమ్మ అన్నారు. శనివారం మాసాయిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రానమ్మ మాట్లాడారు. గ్రామంలో ఉన్న ప్రధాన వీధులు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలదే బాధ్యతని సూచించారు. ఇంటి పరిసరాలను, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో తేళ్లు పాములు ఇళ్లలోనికి వచ్చే ప్రమాదం పొంచి ఉందన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని, శుభ్రమైన ఆహారాన్ని మాత్రమే భుజించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు ఉన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

వర్షాకాల దృష్ట్యా పారిశుధ్య కార్మికుల రక్షణ కోసం రెయిన్ కోట్లు, బ్లౌజులు, బూట్లు, మాస్కులు, సబ్బులు, శానిటైజర్‌లను అందజేయాలని టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తన్నగారి కృష్ణ మాదిగ అన్నారు. శనివారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికీ వర్షంలో తడుస్తూ తమ విధులు ఆపకుండా నిర్వర్తించడం బాధాకరమన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నివారణకై నిరంతరం పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల భద్రత అందరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు అందజేయాలని కోరారు.

కార్మికుల భద్రత ముఖ్యం

మనోహరాబాద్ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



పంచాయతీలో ఉదయాన్నే లేచి ప్రజల కోసం కష్టపడి పనిచేస్తున్న కార్మికుల భద్రత చాలా ముఖ్యమని మనోహరాబాద్ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి రూపాగౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం పంచాయతీ కార్మికులకు వర్షాకాలం రేయిన్ కోట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు బాగుంటే గ్రామం బాగుందని ఆయన పేర్కొన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో ఉదయాన్నే వర్షంలో కూడా వారు పనులు చేయాల్సి ఉంటుందని దాంతో అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలన్నారు. వర్షాకాలం కావడంతో వర్షం నుంచి వారికి భద్రత కల్పించేందుకే రేయిన్ కోట్‌లను అందజేస్తున్నట్టు తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
ఆదివారం | 28 జులై 2024 | www.navatelangana.com

వర్షంలో పనిచేస్తున్న సిబ్బందికి రెయిన్ కోట్ లు అందజేయాలి

- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి

నవతెలంగాణ-సిద్దిపేట



వర్షంలో పని చేస్తున్న సిబ్బందికి వెంటనే రెయిన్ కోట్ లు ఇప్పించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అధికారులను ఆదేశించారు. శనివారం ఇమాం బాద్ రోడ్డు వైపున సుడా సిబ్బంది మొక్కల నాటుతున్న పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆరోగ్య సిద్దిపేట ను తయారు చేయాలన్న మంచి సంకల్పం తో రన్నర్స్ అసోసియేషన్ 28న రంగనాయక సాగర్ వద్ద నిర్వహిస్తున్న హాఫ్ మారాథన్ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. చెత్త, కవర్, పేపర్ వంటివి లేకుండా శుభ్రం చేయాలని సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత ని ఆదేశించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. 21 కిలో మీటర్లు రన్నింగ్ 5 గంటలకు , 10 కిలో మీటర్లు 5:30 నిమిషాలకు, 5 కిలో మీటర్లు 6 గంటలకు నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్ లో పట్టణ ప్రజలు సైతం పాల్గొని విజయవంతం చేసి తమ ఆరోగ్యాన్ని సైతం మెరుగు పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి భాధ్యత

నవతెలంగాణ-నంగునూరు



మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్, ఇంచార్జి ఎపీఓ ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. శనివారం నంగునూరు గ్రామ పంచాయ తీలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి మూడు పూల మొక్కలు, మూడు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, ఎఎన్ఎం లు జి. సామ్రాజ్యం,ఎస్.రజిత వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్,వీఓఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్ లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రామ నామమే శాశ్వతం లిఖించి, తరించండి.

నవతెలంగాణ-గజ్వేల్



ఆషాఢ మాస శనివారం సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్షలాది భక్తులు లిఖించినటువంటి రామ నామాలతో అద్దాల మందిరంలో కొలువైన సీతారాములకు లిఖిత రామ నామాలతో ప్రత్యేకంగా అభిషేకించినట్లు సంస్థ అధ్యక్షులు భక్తిరత్న రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయని ఆయన చెప్పారు.. అలాంటి నామాన్ని ప్రతి ఒక్కరు లిఖించాలన్నారు. యువతీ, యువకులు, వృద్దులు చదువు రాని వారు సైతం కోట్లాది సంఖ్యలో రామ నామాన్ని లిఖించి తరిస్తున్నారన్నారు. చివరికి తోడుండేది రామ నామం అక్కటే అన్నారు.రాముడు ధర్మానికి ప్రతిరూపం, రామరాజ్యం సంక్షేమానికి ప్రతిబింబం, రామనామం వేదాల సారం, రామ తత్వమే మానవత్వం అన్నారు. రామకోటి వ్రాయాలనే వారికి రామకోటి పుస్తకాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంజులక్క

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సచివాలయంలో శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

సైన్స్ రంగంలో ప్రతి విద్యార్థి రాణించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



సైన్స్ రంగంలో ప్రతి విద్యార్థి కూడా రాణించాలని జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ రామస్వామి అన్నారు. శనివారం సకురా సైన్స్ పరీక్ష ప్రశ్నాపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులలో అన్వేషితకు దోహదం చేస్తుందని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన వారు జపాన్ దేశంలో ఉన్న అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీని చూస్తారన్నారు. వారు నిపుణత కలిగిన శాస్త్రవేత్తలను కలుస్తారని, వారితో అనేక విషయాలను పంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన వారు నవంబర్ 10 నుంచి 16 వరకు జపాన్ సందర్శన ఉంటుందని తెలిపారు. ఈ సకురా సైన్స్ పరీక్షలో మోడల్ స్కూల్ లచ్చపేట విద్యార్థిని సృజన రాష్ట్ర స్థాయికి ఎన్నికైందని తెలిపారు. ఎన్నికైన విద్యార్థి సృజనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, రిసోర్స్ పర్సన్స్ సాదత్అలీ, కోటేష్, విద్యార్థుల గైడ్ టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెట్టుకు బైకు ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ -ములుగు



సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు శివ కుమార్, సాయికుమార్ 26.07.2024 వ రోజు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంట్లో నుండి కెటిఎమ్ డ్యూక్ 200 బైక్ నెంబర్ టీజీ 36 0845 గల వాహనంపై బయలుదేరి వెళ్లగా. కొత్తూరు గ్రామ శివారులో బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా సాయికుమార్ (22) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా శివ కుమార్ అనే యువకునికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సాయి కుమార్ తండ్రి తెలిపారు. ఎస్ఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

నేత్రదానం గొప్పది

నవతెలంగాణ-గజ్వేల్



నేత్రదానం గొప్పదని వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్తా అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో తాటిపల్లి భాగ్యలక్ష్మి అనే మహిళ మరణంతో ఆమె నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు భర్త రవీందర్ ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. భాగ్యలక్ష్మి కుటుంబం ఎంతో బాధలో ఉన్నప్పటికీ భవిష్యత్తు ఉన్న భాగ్యలక్ష్మి నేత్రాలు దానం చేస్తే మరికొన్ని దశాబ్దాల పాటు లోకాన్ని చూసినట్లు ఉంటుందని కుటుంబ సభ్యులు భావించి నేత్రదానాలు చేసినట్లు ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో గజ్వేల్ పట్టణంలో చాలామంది నేత్రదానాలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు నంగునూరు సత్యనారాయణ, సిద్ధి నవీన్ కుమార్, ఉమేష్, అయితే సత్యనారాయణ, మహేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన మహిషాసుర మర్ధిని అమ్మవారి జాతర

- అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు
- నేత్ర పర్వంగా కొనసాగిన జాతర

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో శ్రీ మహిషాసుర మర్దిని (పార్వతి దేవి) అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. మహిషాసుర మర్దిని అమ్మవారిని శనివారం దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిటుకుల శివారెడ్డి మాట్లాడుతూ పురాతన దేవాలయం మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయం దాదాపు 500 సంవత్సరాల పూర్వం బెజగామలో వెలిసిన అమ్మవారు, కొలిచిన వారికి కొంగుబంగారంగా ఉందన్నారు. భారతదేశంలో మొదటి ఆలయం మహిషాసుర అమ్మవారి దేవాలయం కర్ణాటక రాష్ట్రం మైసూరులో, రెండవ దేవాలయం తెలంగాణ రాష్ట్రం లోని గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో కొలువుతీరిందన్నారు. గతంలో కాకతీయ మహారాజులు పాలించిన సమయంలో మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయం నిర్మించారని,ఇటీవల ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. ఇంకా ఆలయ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు నెరవేరుతయని ప్రజల విశ్వాసం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహితులు వెంకటేశం శర్మ,అశోక్ శర్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్దూరు పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామంలో మురుగునీరు, నిలిచోట ఆయిల్ బాల్స్, గడ్డి మందు. దోమల మందు. పిచికారి చేయించారు. అలాగే ఇంటింటి జర సర్వేను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు వర్షాకాలంలో తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చుక్క ముక్కతోనే చుట్టరికం



- లేదంటే బంధాలు దూరమే
- పల్లెలో పెరుగుతున్న కల్చరల్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఒకప్పుడు ఇంటికి చుట్టం వస్తే మర్యాద మాములుగా ఉండేది కాదు... దూరం చుట్టమైన దగ్గర బంధువైన ఒకే తీరుగా మర్యాద చేసేవారు... అంతే కాదు కుండలో కలిగిన కాడికి కడుపు నిండా తినిపించి బందుత్వానికి బాటలు వేసుకున్నారు... నాడు మర్యాద నాటుకోడి, ఈత కల్లు స్పెషల్ గా మారింది.... మద్యం మర్యాద చాలా తక్కువే. నేడు బంధాలు బంధుత్వాలు చుక్క ముక్కతోనే ముడి పడి ఉన్నాయి. చుక్కముక్క లేకుంటే వచ్చి చుట్టం ఎడమోహంతో వెనుదిరుగున్న సందర్భాలు చోటు చేసుకుంటున్నాయి. పేదలు చుక్క ముక్క చుట్టరికంతో అప్పుల పాలు అవుతున్నారు. మర్యాద మంచిగా లేకుంటే ఆ కుటుంబాల వైపు చుట్టాలు చూడని వైనం. ప్రస్తుతం చుక్క ముక్క చుట్టారికాలే బంధాలు పెంచుకుంటున్నాయి.

ఐతారం వస్తే దావతులే...

ఎనుకట పండుగలు వస్తేనే ఇంట్లో దావత్ సందడి ఉండేది. పెద్ద పండుగలు దసరా, సంక్రాంతి. మిగతా పండుగలు అంతంతే చేసుకునేవారు. పండుగ వస్తే చాలు ప్రతి ఇంటా ఆడ బిడ్డల అల్లరి ఉండేది. వారం పది రోజులు ఇంట్లో చుట్టాల సందడి సంతరించుకునేది. ప్రస్తుతం పండుగల వైభవమే మారిపోయిం ది. ప్రతి ఇంటా ప్రతి రోజు పండుగ వాతావరణం నెలకొంటుంది. ఐతారం అయితే ఊరంతా ముక్క చుక్క వాసనలే. పెద్దల నుంచి పిల్లల వరకు ఎంజాయ్ చేసేందుకు వెనుకడడం లేదు.



బలపడుతున్న ఆర్థిక బందాలు..

బంధాలకు పేద ధనిక తేడా లేదు. కానీ కొంతకాలంగా చుట్టారికంలో పేద ధనిక తేడా విపరీతంగా కనిపిస్తుంది. పాశ్చాత్య సంస్కృతి ప్రభావమో లేకా ధన బలమో కానీ బంధాలు ఆర్థిక వ్యవస్థతో కూడుకుంటున్నాయి. భూములకు ధరలు పెరగడంతో రక్త సంబంధాలు కనుమరుగు అయి ఆర్థిక బంధాలు బలపడుతున్నాయి. మంచి, మాట , చిన్న పెద్ద అంటూ మర్యాదలు లేకుండా పోతున్నాయి. ఆర్థికంగా ఉంటే చాలు బంధాలు కలుపుకోవడానికి పోటీ పడుతున్నారు. రక్తం పంచుకుని పుట్టిన వారు ఆర్థిక ఇబ్బందులతో విడిపోతున్న విష సంస్కృతి నేడు కొనసాగుతుంది.

పెళ్లిరోజు, పుట్టిన రోజులే...

నేడు పెద్ద పండుగలు పెళ్లి రోజులు, పుట్టిన రోజులే. దూరం బంధువులైన సరే ధనం ఉంటే చుట్టారికం కలుపుకుని పెళ్లి రోజులు, పుట్టిన రోజులు ఘనంగా చేసుకుంటున్నారు. పల్లెలో పిల్లలు, పెద్దలు అంత ఈ రెండింటినే ఎక్కువగా పండుగ వాతావరణం మించి చేసుకుంటున్నారు. మద్యంతో పాటు మాంసం వంటలు చేసి పెళ్లి తరహాలో దావత్ చేసేందుకు వెనుకడుగు వేయడం లేదు. రాజకీయ నాయకులు వీటిని అసరాగా చేసుకుని పోటీ పడి కేక్ కట్ చేస్తూ, శాలువాలు కప్పడం ప్రస్తుతం ఫ్యాషన్ గా మారింది.

అనుమతులు ఆన్ లైన్ కాకుండా మాన్యువల్ గా ఇవ్వాలి

- తెలంగాణ టింబర్ డిపో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమణయ్య

నవతెలంగాణ-సిద్దిపేట



కట్టెల అమ్మకాల విషయంలో ప్రస్తుతమున్న ఆన్ లైన్ విధానం ద్వారా అనుమతులు ఆలస్యం అవుతున్నాయని, రెండు రోజుల్లో అనుమతి ఇవ్వకుంటే మాన్యువల్ గా అధికారులు అనుమతి ఇవ్వాలని తెలంగాణ టింబర్ డిపో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమణయ్య ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో సిద్దిపేట జిల్లా టింబర్, సామిల్ అసోసియేషన్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టింబర్ డిపోలు, సామిల్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టింబర్ ఫెడరేషన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా కలప రవాణాకు సంబంధించిన ఆన్లైన్ పర్మిట్లతో టింబర్ డిపో లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి అన్నారు. ఆన్లైన్లో అప్లై చేసినప్పటికీ ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లనో, సర్వర్ సమస్య వల్ల సమయానికి పర్మిట్లు రావడం లేదన్నారు. రెండు రోజులలో ఒక ఆన్లైన్ పర్మిట్ రాకపోతే పాత పద్ధతిలో మాన్యువల్ గా పర్మిట్ ఇవ్వాలని కోరారు. పర్మిట్లు ఆలస్యం కావడం వల్ల బిల్డర్ లతో, గృహ నిర్మాణదారులతో టింబర్ డిపో యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సమస్యపై చర్యలు తీసుకొని, తమకు మేలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. అహ్మదాబాద్ లో జరిగే జాతీయ స్థాయి ఫెడరేషన్ సభల ద్వారా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెలిపార. అనంతరం అసోసియేషన్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఆయనను సత్కరించారు. టింబర్ డిపో యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు బాలరాజ్, సాయన్న గారి సుందర్, రాజన్న, అన్వర్, సత్యనారాయణ, ఖయ్యుము పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలి

- గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్

నవతెలంగాణ-గజ్వేల్



సమాజంలో వృత్తి తో పాటు సేవా భావంతో చేసే రజకుల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పించాలని గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ కోరారు. శనివారం గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రజకులకు సరైన కేటాయింపులు లేకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్ కు కేటాయించిన బడ్జెట్లో ప్రభుత్వం రజకుల సమస్యలను విస్మరించిందన్నారు. ఈ క్రమంలో గతంలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లక్షలాది మంది రజకుల ఆశలు అడియాసలైనాయని వాపోయారు. రజకుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం లాండ్రీ దుకాణాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ను సరఫరా చేసిందని గత కొద్ది నెలల నుంచి విద్యుత్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం వాటిని తక్షణమే ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ కు చెల్లించాలని కోరారు. కాగా రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్ లకు అధ్యక్షులు నియమించిన ప్రభుత్వం రజక ఫెడరేషన్ (వాషర్ మెన్ ఫెడరేషన్) కు ఇంతవరకు అధ్యక్షులను నియమించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రజకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన విధంగా నిధులు కేటాయించి రజక ఫెడరేషన్ కు అధ్యక్షుడి నియామకానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సమావేశంలో గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం ప్రధానకార్యదర్శి రాంగారి శ్రీధర్ నాయకులు మెతుకు నర్సింలు రాచకొండ బాల్ నర్సయ్య రామ్ గారి శివ రాజయ్య, ఎల్లన్న గారి మల్లేశం, ఎల్లన్న గారి రాములు అక్కారం నర్సింలు రాచకొండ యాదగిరి వడ్లకొండ శ్రీనివాస్ రాచమల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ పాఠశాల లో ఘనంగా బోనల పండుగ ఉత్సవాలు

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్



చదువుతో పాటు తెలంగాణ సంస్కృతి, ఆచార సంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలియజేసేందుకు బోనాల పండుగ ఉత్సవాలను నిర్వహించాడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు స్వప్న తెలిపారు. ఆషాఢమాసం సందర్భంగా శనివారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని హనుమాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులు బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల పోతురాజు వేషధారణ, నృత్యాలు, బోనాల ఊరిగేంపు పలువురుని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ ఆషాఢమాసంలో బోనాల ఉత్సవాలను జరుపుకోవడంలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని చెప్పారు. భోనం అనగా భోజనం అని అర్థం. ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళుతుందని, అమ్మవారిని భోనంతో ఎదుర్కొని ఓడి బియ్యం, చీరే సారేలను అందించి పూజిస్తారని తెలిపారు. అంతేకాకుండా బోనాలు పూర్వకాలంలో వర్షాకాలం ఆరంభంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వేపాకు, పసుపు, కుంకుమలతో అమ్మవారిని పూజించే సంప్రదాయం ఉందని విద్యార్థులకు సూచించారు. చిన్నప్పటి నుంచి విద్యార్థులకు, చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తే భవిష్యత్తులో మంచి క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకులు బుడిమ బాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల మధ్యన సొంత ప్లాట్లలో అపరిశుభ్రత ఉంటే చర్యలు తీసుకుంటాం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్





ఇండ్ల మధ్యన ప్లాట్ లలో చెత్తాచెదారం చెట్లు మొలిచిన యజమానులకు సమాచారం ఇచ్చి చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు పరిధిలో ప్రజ్ఞాపూర్ లో పాడుబడ్డ బావి స్థల యజమానులతో మాట్లాడి వెంటనే పూడ్చాలని వారికి సూచించారు. ప్లాటు యజమాని స్పందించకపోతే మున్సిపాల్ ఆ స్థలాన్ని నోటీలు ఇచ్చి చర్యలు తీసుకుంటుందని వారు చెప్పారు. ఇండ్ల మధ్యన చెత్తాచెదారంతో ఉండి విష స్వరూపాలు నిలయముగా మారిందని ఇళ్ళ మధ్యన ఉండడం వల్ల ప్రజలు భయాందోళన గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ఆ బావి చుట్టూ ఉన్న ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి ఆ బావి చుట్టూ ఉన్న ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారని వారు చెప్పారు. ప్రజలకు ఇబ్బందిగా మారిందని స్థలం యజమానులు వెంటనే స్పందించి పాత బావిని పూడ్చాలని వారు సూచించారు. అదేవిధంగా లక్ష్మీ ప్రసన్న నగర్ లో ప్లాట్లు యజమానులు బేస్మెంట్ నిర్మించి వదిలిపెట్టగా రోడ్డు లో నీరు నిలిచిపోతుందని దీంతో ఇక్కడ కాలనీలో నివసించే ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు అవుతున్నాయని మున్సిపాల్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారని వారు అన్నారు. ప్లాట్లు చుట్టూ రాతి గోడ నిర్మించడం వల్ల నీరు రోడ్డుపైనే నిలుస్తుందని వెంటనే ప్లాట్ల యజమానులతో సమావేశమై నిర్ణయం తీసుకుంటామని వారు చెప్పారు. లక్ష్మీ ప్రసన్న నగర్ కాలనీలో నెలగొన్న సమస్యలపై దృష్టి పెడతామని వారు చెప్పారు. ప్లాట్ యజమానులు వెంటనే స్పందించి కాలనీ లో నిలవన్న రోడ్డు సమస్యను పరిష్కరించేలా చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, మున్సిపల్ అధికారులు శ్రీధర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మౌన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిద్దిపేట



దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, 398 స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నేషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రూపొందించిన పోస్టర్లను శనివారం సిద్దిపేటలోని శివానుభవ మండపం వద్ద జేఏసీ నేతలు ఆవిష్కరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 30న ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ పిలుపుమేరకు హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద మౌన దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య చికిత్స అందజేయాలని, ఐ ఆర్ ను 20 శాతం పెంచాలని , కమ్యూటేషన్ విలువ రి స్టోర్ కాలాన్ని 15 సంవత్సరాలకు బదులుగా 12 సంవత్సరాల తగ్గించాలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పెన్షనర్లకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ప్రత్యేక డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 398 వేతనంతో నియమింపబడ్డ ప్రత్యేక ఉపాధ్యాయులకు ఏపీ ప్రభుత్వం నో షనల్ ఇంక్రిమెంట్లను ఇస్తూ ఉత్తర్వులను విడుదల చేసిందని, ఇదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పెన్షనర్ల జేఏసీ నాయకులు జోగు బిక్షపతి, అన్నమరెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సత్తయ్య మల్లారెడ్డి, జాన్ వెస్లీ, వై నర్సింలు, కొండయ్య , కనకయ్య , మల్లయ్య, బ్రహ్మాచారి, సిహెచ్ నర్సింలు, అంజిరెడ్డి, వి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులను బెదిరిస్తే సహించం

- దళిత అధికారులపై నీ బెదిరింపులా
- దళిత చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మే నాయకులను ప్రజలు నమ్మరు
- దళిత కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్

నవతెలంగాణ-నంగునూరు



ఎలాంటి తప్పులు లేకున్నా దళిత అధికారులపై చిన్నచూపు చూస్తూ వారిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పట శంకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిన్నటి వరకు పలు కేసుల్లో ఇరుక్కొని ఉన్న చక్రధర్ గౌడ్ నేడు కాంగ్రెస్ పార్టీ అధికారానికి రాగానే ఎలాంటి సభ్యత్వం లేకుండా పార్టీలో చేరి చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లు తన స్వార్థం కోసం పోలీసు అధికారులపై ప్రెస్ మీట్ లు పెట్టి దురుసుగా మాట్లాడటం సరికాదన్నారు. అతనిపై ఉన్న కేసుల పై ఏ అధికారి అయిన చట్ట ప్రకారం తన పని తను చేసుకుంటూ పోతాడన్నారు. ఒక దళిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారిపై దురుసుగా మాట్లాడడం సరికాదన్నారు. పార్టీలో సభ్యత్వం లేని చక్రధర్ గౌడ్ రోజుకో మాట మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రభుత్వంలో పని చేసే అధికారులకు చెడ్డ పేరు తెస్తూ ఉన్నాడన్నారు. పూటకో పార్టీ మార్చే నీవు అధికారం పేరు చెప్పుకొని అధికారులపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. నీ గత చరిత్ర ఏంటో సిద్దిపేట ప్రజలకు బాగా తెలుసునని అన్నారు.ఇప్పటికైనా విమర్శలు చేసిన అధికారికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు పార్టీ పేరు చెప్పకుండా ట్రస్ట్ పేరుతో వెళుతున్నాడని, ఫోటోలు, పోజుల కోసం సిద్దిపేటలో కూర్చొని పార్టీ పేరుపై ప్రెస్ మీట్ లు పెడుతున్నాడని ఆరోపించారు. మరోసారి ఏ అధికారి పైన ఆరోపణలు చేసిన దళిత సంఘాలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించారు.

ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం సభ్యులు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని శనివారం కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ దశరథ్, వి ప్రశాంత్, జి నరేందర్ రాజన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్ పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం వారు ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి, పలు రికార్డులను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం రోగులకు వారికి అందుతున్న సేవలను వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత వసతుల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్, ఆర్ఎంవో డాక్టర్ రాము, డ్యూటీ డాక్టర్ శివ ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతి కుమారి, రోజ్ మేరీ, విజయలక్ష్మి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్, గౌతమ్, కాయకల్ప బృందం సభ్యులు పాల్గొన్నారు.

చెట్టుకు బైకు ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-ములుగు



సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు శివ కుమార్, సాయికుమార్ ఈ నెల 26వ తేదిన అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంట్లో నుంచి కెటిఎమ్ డ్యూక్ 200 బైక్ నెంబర్ టీజీ 36 0845 గల వాహనంపై బయలుదేరి వెళ్లారు. కొత్తూరు గ్రామ శివారులో బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా సాయికుమార్ (22) అక్కడికక్కడే మృతి చెందగా శివ కుమార్కు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సాయి కుమార్ తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థుల తల్లులు

నవతెలంగాణ-మర్కుక్



శిక్షా సప్తాహ్లో బాగంగా మండల పరిధిలోని చేబర్తి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ శిక్షా సప్తాహ్ బాగంగా పర్యావరణ పరిరక్షణ సంకల్పయాత్ర, కృత్యాల(మిషన్ లైఫ్ యాక్టివిటీస్) కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో పోషణ్ దినోత్సవం నిర్వహణ, ఎకోక్లబ్ల ఏర్పాటు, విద్యార్థులు, వారి తల్లులు, మాతృభూమి మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై అవగాహన కల్పించమన్నారు.పాఠశాలలో అధిక సంఖ్యలో మొక్కలు నాటేల కృషిచేస్తు సంరక్షించే బాధ్యత తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్,జ్యోతి, స్వాతి,విద్యార్థులు, వారి తల్లులు,తదితరులున్నారు.

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

5

ఆదివారం | 28 జులై 2024 | www.navatelangana.com

మత సామరస్యానికి పీర్ల పండుగ ప్రతీక

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రతి ఏటా మొహరం పండుగ సందర్భంగా గ్రామ గ్రామాన నిర్వహించుకునే పీర్ల పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం పీర్ల పండుగ సందర్భంగా మండలం అక్కారం గ్రామంలో నిర్వహించిన పీర్ల పండుగ ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల మతాలకతీతంగా పీర్ల పండుగ నిర్వహించుకుంటామన్నారు. మొహరం పండుగ సందర్భంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క గ్రామంలో నిర్వహించడం నాటి నుంచి వచ్చిన సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని మొహరం పండుగ సందర్భంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క గ్రామంలో నిర్వహించడం నాటి నుంచి వచ్చిన సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్, నక్క రాములు గౌడ్, అజ్గర్, లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, బాలరాజు, వీరారెడ్డి, పోచయ్య, ప్రసాద్, లక్ష్మణ్, గంగయ్య, వహీద్, బాబా తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి పిల్లలకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన నాచగోని సాయికిరణ్ 13వ వర్ధంతిని పురస్కరించుకొని. నాచగోని సాయికిరణ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని మూడు అంగన్ వాడి కేంద్రాల్లోని పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ నాచగోని పద్మ లక్ష్మణ్ గౌడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నాచగోని లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తమ కొడుకు అకాల మరణం చెందడంతో అతని జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, దుర్గ భవాని, రజిత, హెల్పర్లు సమత, విజయ,లక్ష్మి, ట్రస్టు సభ్యులు నాచగోని వెంకట్ గౌడ్, సంధ్య, నాచగోని పూర్ణచందర్, చెన్నోజు రాజు, తుమ్మ గోపి, తుమ్మ వెంకటేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్ ప్లేస్ మార్చాలి

బస్టాండ్‌ను పరిశీలించిన కరీంనగర్ రేంజ్ ఈడి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండులో వాహనాల పార్కింగ్ ప్లేస్‌ను మార్చాలని కరీంనగర్ రేంజ్ ఈడి వినోద్ కుమార్ డిఎంకు సూచించారు. శనివారం హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండును ఈడి వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో కొంతమేరకు మార్పులు చేసేది ఉందని పేర్కొన్నారు. బస్టాండ్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. బస్సుల రాకపోకల వివరాలను, బస్టాండ్‌లోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ పోచయ్య లింగం, హుస్నాబాద్ డిఎం సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాల దోపిడీని అరికట్టాలి

డీఈవోకు బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినతి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య, వికాస్, కృష్ణవేణి పాఠశాల యాజమాన్యాలు ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరిట చేస్తున్న దోపిడీని అరికట్టాలని బీఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలల యాజమాన్యాలు చేస్తున్న దోపిడీని అరికట్టాలని కోరుతూ శనివారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ పట్టణంలోని మూడు పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పుస్తకాలు, యూనిఫారాలు పాఠశాలలోనే బహిరంగంగా విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. శ్రీచైతన్య పాఠశాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని, సరియైన క్రీడా ప్రాంగణం కూడా లేదని జిల్లా విద్యాధికారి స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

నర్సింగ్ విద్యార్థినిలకు సీపీఆర్‌పై అవగాహన

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో నర్సింగ్ విద్యార్థినిలకు సీపీఆర్‌పై ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి అవగాహన శనివారం కల్పించారు. అత్యవసర సమయాల్లో గుండెపోటు వచ్చినప్పుడు వెనువెంటనే సేఫ్ ప్లేస్‌కు తరలించి, సీపీఆర్‌ని అందించాలని, అలా అందించడం వల్ల పది మందిలో ఆరుగురు ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ జిల్లా కోఆర్డినేటర్లు రాజేందర్, వెంకటరమణ పాల్గొన్నారు.

స్కూల్‌లో బోనం ఎత్తిన విద్యార్థినిలు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని ఓక్లే ఇంటర్నేషనల్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని ఎంతో ఉత్సాహంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. విద్యార్థులచే పోతారాజుల వేషధారణ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్స్ వైవి రావు, బిట్ల యాదగిరి హాజరై మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజెప్పాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇలాంటి పండగలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయి

నవతెలంగాణ-చేర్యాల



మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె ఐలయ్య, మల్లికార్జున్ అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని నాగపురి గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం ఎనలేని సేవలు అందించారన్నారు. అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు వ్యాపింప చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, అబ్దుల్ కలాం సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తుమ్మ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండమీది కర్ణాకర్, ఉపాధ్యక్షులు గూడెపు మహేష్, ప్రతినిధులు తలారి శ్రీనివాస్, నాగపురి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి రిమాండ్


నవతెలంగాణ-వర్గల్



మండలంలోని మైలారం గ్రామ శివారులో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని రిమాండ్‌కి తరలించారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జానకిరామ్ రెడ్డి, గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మైలారం గ్రామంలో ఓ రైస్ మిల్‌లో పనిచేసే బీహార్‌కి చెందిన వినయ్ కుమార్ (28) గత కొద్ది రోజులుగా గంజాయి అమ్ముతున్నాడు. పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు మైలారం గ్రామశివారులో అనుమానాస్పదంగా ఉన్న వినయ్ కుమార్‌ని విచారించగా అతని బైక్‌లో 50 గ్రాముల గంజాయి లభించింది. గత కొద్ది కాలంగా బీహార్‌కి చెందిన మీరు చౌదరి (25) వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేస్తూ తాను తాగుతూ, చుట్టు పక్కల గ్రామంలోని హమాలి లేబర్‌కి గంజాయి అమ్ముతున్నట్లు తెలిపాడు. నిందితుడి వద్ద నుంచి 50 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్, బైక్, స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు. ఎవరైనా గంజాయి తాగుతున్నా, అమ్ముతున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎస్‌ఐని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు


నవతెలంగాణ-తొగుట



నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రవి కాంత్ రావును మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం తొగుట పోలీస్ స్టేషన్‌కు ఇటీవలే బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్ఐ రవి కాంత్ రావు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాంపూర్ రమేష్, నాయకులు సంజీవులు, బాలరాజ్, గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ అకాడమీకి ఎంపికైన గౌరవెల్లి విద్యార్థులు

నవతెలంగాణ-అక్కన్నపేట



హనుమకొండ జిల్లా కేంద్రంలోని రెజ్లింగ్ అకాడమీకి గౌరవెల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు భైరీ ప్రవీణ్, బండి రిషికేష్‌లు ఎంపికైనట్లు పీఈటీ జంగపల్లి వెంకట నరసయ్య, శనివారం తెలిపారు. ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రెజ్లింగ్ అకాడమీ ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచినందుకు అకాడమీకు ఎంపిక చేసినట్లు తెలియజేసారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. జ్యోతి, ఉపాధ్యాయులు రామన్ బాబు, నోముల చంద్రారెడ్డి, అడేపు శ్రీనివాస్, కృష్ణకుమారి, మంజు, ఏవి ఆర్, రాజన్న, రామ, రైసా నస్రిన్, వెంకటరామిరెడ్డి నాతోపాటు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రేణుక శ్రీనివాస్, తదితరులు అభినందించి వర్షం వ్యక్తం చేశారు.

నిరుపయోగంగా మర్కూక్ ఫంక్షన్ హాల్

- మందు బాబులకు అడ్డగా మారిన వైనం

నవతెలంగాణ-మర్కూక్







మండల కేంద్రమైన మర్కూక్ సామూహిక ఫంక్షన్ హాల్ నిరుపయోగంగా ఉంది. దీంతో మందు బాబులకు అడ్డగా మారిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2017లో ఎస్.డి.ఎఫ్ నిధుల నుంచి రూ. 1.50 కోట్లు మంజూరయ్యాయి. దీంతో 13 మే 2022 న అప్పటి వైద్య,ఆరోగ్య, కుటుంబ శాఖ మంత్రి అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు సదరు కాంట్రాక్టరు గ్రామ పంచాయతీ కి అప్పచెప్పకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. అప్పటి అధికార ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు పట్టించుకోక పోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు, మందు బాబులకు అడ్డగా మారిందని ప్రజలు వాపోతున్నారు. దీంతో రాత్రింబవళ్ళు మందుబాబులు లోపలికి చొరబడి ఫంక్షన్ హాల్ లో కూర్చొని మద్యం సేవిస్తున్నారు. మద్యం సేవించిన తరువాత ఖాళీ బాటిళ్లను సైతం అక్కడే పడవేసి వెళుతున్నారు. ఇటు వైపు ఏ ఒక్క పోలీసులు పెట్రోలింగ్‌కు వస్తారనే భయం కూడా లేకపోవడంతో, దీనివల్ల విచ్చలవిడిగా అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ సిగరెట్లు తాగుతూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు తెలిపారు. పోలీసులు కన్నేసి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా పట్టించుకోక పోవడం స్థానిక ప్రజలు పెదవి విరుస్తున్నారు. అధికారంలో ఉన్నపుడు హంగామా చేసిన బీఆర్ఎస్ నేతలు అవైపు చూడకపోవడం గమనార్హం. ఏదేమైనా అధికార, ప్రతి పక్షనాయకులు చొరవ తీసుకుని ఫంక్షన్ హాల్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

గంజాయి వద్దు జీవితం ముద్దు

- మాదకద్రవ్యాలపై యువత దూరంగా ఉండాలి
- పుల్లూరులో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం
- ఏసీపీ మధు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్





గంజాయి గుట్కా ఆల్కహాల్ మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఏసిపి మధు అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ముందుగా నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు. పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా పూర్తి వివరాలు క్షణంలోనే చెక్ చేయడం జరుగుతుందన్నారు. నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. గ్రామంలో 25 మోటార్ సైకిల్ వాహనాల పేపర్లు తనిఖీ చేశామన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై దాడి చేసి ఆరు వేల లిక్కర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో సీజ్ చేసి కేసులు నమోదు చేశామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో గాని, డయల్ 100 కాల్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహిస్తున్నామని, దీంతో నేరాల రేటు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి,రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, మరియు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

హైపటైటిస్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

- నిర్లక్ష్యం చేస్తే వ్యాధి తీవ్రతతో అత్యంత ప్రమాదం
- పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఉమేష్

నవతెలంగాణ-ములుగు/గజ్వేల్ రూరల్



ప్రపంచంలో రోజురోజుకు విస్తరిస్తున్న హైపటైటిస్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హంస పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ హైపటైటిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా క్షీరసాగర్ హంస హెూమియో మెడికల్ కళాశాల, పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైపటైటిస్ కాలేయానికి సంబంధించిన వ్యాధి కాగా, నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని స్పష్టం చేశారు. హైపటైటిస్ ఆసాధారణమైన తీవ్రమైన, స్థిరమైన వ్యాధికాగా, నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలంగా మారే ప్రమాదం ఉందని చెప్పారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలలో ఈ వ్యాధి ప్రబలే అవకాశం ఉందని, దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేస్తే కాలేయం దెబ్బతిని క్యాన్సర్‌గా మారే అవకాశం ఉందన్నారు. చిన్న పిల్లలలో టీకా వేయడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చన్నారు. ఆకలి మందగించడం, అలసటగా ఉండడం, కడుపునొప్పి, కీళ్లనొప్పి, దురద, వాంతులు, చర్మంలో మార్పు తదితర వాటి ద్వారా వ్యాధి లక్షణాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు. హైపటైటిస్ వ్యాధి నివారణకు వైద్యులను సంప్రదించి ప్రత్యేక టీకా వేసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్ నివరించవచ్చన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆల్కహాల్ తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి ప్రబలే అవకాశం కూడా ఉన్నట్లు వివరించారు.పీజీ విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున హాజరైన రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పద్మజ, మెడికల్ సూపరింటెండెంట్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కత్తి శ్రీనివాస బాబు ,ప్రిన్సిపల్ నూరుస్ సహేర్ ఖాన్, డాక్టర్ సాయి సంతోష్ కిరణ్, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, డాక్టర్ శ్వేతల్,పాల్గొన్నారు.

ఆగస్టు 9న హలో మాదిగ ఛలో ఢిల్లీ

నవతెలంగాణ-తొగుట



హలో మాదిగ ఛలో ఢిల్లీ ఆగస్టు 9న మాదిగల మహా ధర్నా విజయవంతం చేయాలని ఎమ్మార్పీ ఎస్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం తొగుట మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఎస్సీ లను ఏబీసీడీలుగా విభజిస్తామని చెప్పారని గుర్తు చేశారు. మాదిగ దండోరా సభలకు బీజేపీ అగ్రనాయకత్వం ఎస్సీలలో 59 కులాలు రిజర్వేషన్ సమాన పంపిణీ జరపాలని, పార్టీ కట్టుబడి ఉందని నమ్మబలికారని ఆరోపించారు. ప్రభుత్వం ఒక దశాబ్దం కాలం పరిపాలించినా ఎస్సీ వర్గీకరణ చేయలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల ఓట్ల మీద ఉన్న ప్రేమ ఎస్సి వర్గీకరణపై చూపలేదని, ఎస్సీ వర్గీకరణ చేయక పోవడం వల్ల మాదిగ కులాల వారికి విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో పూర్తిగా అన్యాయం జరుగుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ లో జరిగిన మాదిగ దండోరా సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారని మాదిగ ఉపకులాల ప్రజలు ఎంతో సంతోషపడ్డారన్నారు. 29 సంవత్సరాల వర్గీకరణ కోరిక నెరవేరుతున్నదని ఆశించిన తరుణంలో నరేంద్ర మోడీ మీ వెనుక నేనున్నాను, ఎస్సి వర్గీకరణ విషయంపై కమిటీ వేస్తానని చెప్పడం దేశంలో ఉన్న మాదిగల అందరిని ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. గతంలో వేసిన కమిషన్‌ల వల్ల మాదిగ, ఉప కులాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ ఎలుపుల స్వామి ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంబాయి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు జంగాపల్లి సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి లింగాల స్వామి, తొగుట మండల అధ్యక్షుడు రాంపురం రమేష్, కొమ్ము రాజయ్య, ఎడ్ల గోపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి శివాలయం భూమిని కాపాడాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట శభాష్ గూడెం గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ-చేర్యాల



వీరభద్ర స్వామి శివాలయం భూమిని కాపాడాలని శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో శభాష్ గూడెం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ మహమ్మద్ సమీర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ శుక్రవారం దేవాలయానికి సంబంధించిన భూమిని సర్వే చేయడం కోసం ఏడీ నోటీసులు ఇచ్చారని, ఆ నోటీసులను దృష్టిలో ఉంచుకొని డిఐని సర్వే రద్దు చేసుకోవాలని గ్రామస్తులు కోరారన్నారు. 1982 లో భూమి యజమాని ఉప్పల రామచంద్రయ్య శివాలయం అభివృద్ధికి, అర్చకుని జీతభత్యాల కోసం నాగపురి గ్రామ రెవెన్యూ పరిధిలోని 705 సర్వే నెంబర్‌లో 7 ఎకరాల 30 గుంటల భూమిని గుడికి దానపూర్వకంగా ఇచ్చారన్నారు. అప్పటి నుంచి 2013 వరకు రెవెన్యూ రికార్డుల్లో దేవాలయం పేరు వచ్చిందన్నారు. 2007 లో దేవాదాయ ధర్మాదాయ శాఖలో భూమి రిజిస్టర్ కావడం జరిగిందని, 2016 లో ఆ భూమిని తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఉప్పల రామచంద్రయ్య కుమార్తె లక్ష్మీ పట్టా చేసుకున్నారన్నారు. అప్పటి నుంచి ఆ భూమిని ఆక్రమించుకోవడానికి ఎంత ప్రయత్నం చేసినా గ్రామస్తులు తిరగబడడంతో వారి ప్రయత్నాన్ని వెనుకకు తీసుకున్నారన్నారు. 2020 నుంచి ఆ భూమిని మరొకమారు అన్యాక్రాంతం చేసుకోవాలని ప్రయత్నించగా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి భూమిని కాపాడాలని రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు చేశారన్నారు. కోర్టులో కూడా భూమిపై కేసు నడుస్తుందని 1982 నుంచి నేటి వరకు భూమి దేవాలయ ఆధీనంలోనే ఉన్నదని, పట్టాదారు ఎలిషాల లక్ష్మీ కుమారుడు ఎలిషాల ఆనంద్ కుమార్ సర్వే కోసం ఏడీకి దరఖాస్తు చేసుకోగా శనివారం వస్తామని నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఏళ్ల నుంచి దేవాలయానికి భూమి చెందాలని అన్యాక్రాంతం కాకుండా ఉండాలని సర్వే నిలిపివేసి భూమిని దేవాలయానికి చెందే విధంగా ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నాయి బ్రాహ్మణులకు రాష్ట్ర బడ్జెట్‌లో మొండిచేయి

- నాయి బ్రాహ్మణ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకూరి స్వామి

నవతెలంగాణ-రాయపోల్



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వివక్ష చూపుతూ మొండిచేయి చూపిందని నాయి బ్రాహ్మణ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకూరి స్వామి పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌తో నాయి బ్రాహ్మణులకు నిరాశే మిగిలిందన్నారు. బీసీ కులాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా న్యాయం చేస్తామని కామారెడ్డి ఎన్నికల ప్రచార సభలో బీసీ రిజర్వేషన్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 50 సంవత్సరాలు పైబడిన నాయి బ్రాహ్మణులకు 4 వేల పెన్షన్ మంజూరు చేయాలని, ఐదు లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామాలలో మోడల్ సెలూన్ లను ఏర్పాటు సెలూన్ షాపులకు 250 యూనిట్ల ఉచిత సబ్సిడీ విద్యుత్ కొనసాగించాలన్నారు. వెంటనే ఈ అసెంబ్లీ సమావేశంలోనే నాయి బ్రాహ్మణులకు బడ్జెట్ కేటాయించాలన్నారు. అలాగే నాయి బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఫీవర్ సర్వే వివరాలు తెలుసుకున్న హెల్త్ ఆఫీసర్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



పరిసరాల పరిశుభ్రతను పాటించి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునంద అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల, భట్టి రామన్నపల్లి ఇన్నాపల్లి గ్రామాలలో పరిసరాలను పరిశీలించి ఫీవర్ సర్వే నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని సూచించారు. నీటి నిల్వలు ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది వివిధ రకాల రోగాలు రావడంతో పాటు డయేరియా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. నీటిని వేడి చేసుకుని చల్లార్చి తాగాలని వేడి ఆహారాలను మాత్రమే తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీత అంగన్వాడీ టీచర్స్ లత సరోజన విజయ లావణ్య కారోబార్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి మాజీ ఎంపీటీసీ సన్మానం

నవతెలంగాణ-తొగుట



నూతనంగా బదిలీపై విచ్చేసిన పంచాయతీ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు సన్మానించారు. శనివారం వెంకట్రావుపేట గ్రామ పంచాయతీకి నూతనంగా విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శి రవీందర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. అశోక్ రాజ్, గ్రామ పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లింలకు స్మశాన వాటికను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



మల్లన్నసాగర్ ముంపు గ్రామం అయిన లక్ష్మాపూర్‌లో ముస్లిం మైనారిటీలకు (ఖబరస్థాన్) స్మశానవాటికను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆ గ్రామ ముస్లిం మైనారిటీలు కోరారు . శనివారం మీడియాతో మాట్లాడుతూ గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన అబ్బాస్ బి అనే ముస్లిం మహిళ గుండెపోటుతో చనిపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం లక్ష్మాపూర్ గ్రామ ముస్లిం మైనారిటీలకు స్మశానవాటికను గత ప్రభుత్వం కేటాయించలేదన్నారు. మృతదేహాన్ని వారి బిడ్డ గజ్వేల్ నివాసురాలు కావడంతో గజ్వేల్‌లో ఖననం చేద్దామనుకుంటే గజ్వేల్ ముస్లింలు ఒప్పుకోలేదన్నారు. బతిమిలాడి గజ్వేల్‌లో దహన సంస్కారాలు చేయడం జరిగిందన్నారు. ఇంతకు ముందు ఆర్ అండ్ ఆర్ కాలనీలో కొంతమంది ముస్లింలు చనిపోతే వాళ్ళ బిడ్డవాళ్ల ఊరిలో, అమ్మగారి ఊరిలో, అత్తగారి ఊరిలో, ఖబ్రస్థాన్‌లో దహన సంస్కరాలు చేయడం జరిగిందన్నారు. గతంలో ఇదే లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బేగం అనే మహిళ మరణిస్తే లక్ష్మాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వామి సంగాపూర్ వాళ్ళతో మాట్లాడి ఈ ఒక్క మహిళను వాళ్ళ స్మశాన వాటికలో దాహన సంస్కారాలు చేయించారన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి ఒక (ఖబ్రస్థాన్) స్మశానవాటికను, మసీదును ఏర్పాటు చేయాలని ముస్లిం కులస్థులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సర్వం కోల్పోయిన తాము శరీరాన్ని సైతం ఖననం చేసేందుకు ఖబ్రస్థాన్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తమకు కనీసం మౌలిక సదుపాయాలు సమకూర్చాలని కోరుతున్నామన్నారు.

బండారు పల్లీ శ్రీనివాస్‌ను సన్మానించిన డీఈవో

నవతెలంగాణ-సిద్దిపేట



సుదీర్ఘకాలం పీఈటీగా సేవలందించి రిటైర్ అవుతున్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు బండారుపల్లి శ్రీనివాసులును సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి సన్మానించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో శనివారం జరిగిన పాఠశాల క్రీడా సమాఖ్య సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడారంగంలో విశేష సేవలు అందించి, ఎంతో మందిని ఉత్తమ క్రీడాకారులను తయారు చేసిన శ్రీనివాసులును అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ యేడు జిల్లా జట్లు వివిధ క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రంలోని మేటి జట్లుగా ఎదగాలని, దానికై వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా విద్య శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, మండలాల ఫిజికల్ డైరెక్టర్స్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సమాఖ్య కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం టి. జి. పెటా, టీ.ఎస్. పెటా అధ్యక్ష కార్యదర్శులు ఎరువా అశోక్, శ్రీనివాస్, తోట సతీష్, హరికిషన్‌లతో పాటు సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం సభ్యులు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని శనివారం కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ దశరథ్, వి ప్రశాంత్, జి నరేందర్ రాజన్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్ పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం వారు ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి, పలు రికార్డులను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం రోగులకు వారికి అందుతున్న సేవలను వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత వసతుల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్, ఆర్ఎంవో డాక్టర్ రాము, డ్యూటీ డాక్టర్ శివ ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతి కుమారి, రోజ్ మేరీ, విజయలక్ష్మి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్, గౌతమ్, కాయకల్ప బృందం సభ్యులు పాల్గొన్నారు...

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతి

నవ తెలంగాణ - సిద్దిపేట : పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను అసెంబ్లీలో కలిసి వినత పత్రం ఇచ్చినట్లు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతితో కలిసి హైదరాబాదులో వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం దాదాపు 8 వేల కోట్ల పైచిలుకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఉన్నత చదువుల కోసం కాలేజీలలో సర్టిఫికెట్ల కోసం వెళితే ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని యజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ పై చర్చించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర నాయకులు వికాస్, మనీ, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం

సీజన్ ప్రారంభమైనా అందని రైతు బంధు
రుణమాఫీ కూడా అందరికి అందడంలేదు
మాజీ వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు మాంగ్యానాయక్



నవతెలంగాణ - మనోహరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సకాలంలో రైతు బంధు, అర్హులైన ప్రతి రైతుకు రైతు రుణమాఫీ కూడా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని మాజీ వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు మాంగ్యానాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రోహిని కార్తె రాకముందే వేయాల్సిన రైతు బంధు ప్రభుత్వం వేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తుందని రైతులు తుకాలు వేయడంతో పాటు నాట్లు కూడా పూర్తయ్యాయని అయిన ఇప్పటి వరకు రైతు బంధు వేయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంటల సీజన్ ప్రారంభానికి ముందే రైతుల ఇబ్బందులను గుర్తించి రైతు బంధు వేసి ఆదుకునేదన్నారు. పంటలు వేయడానికి రైతులు లాగోడికి అప్పులు చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొందన్నారు. రైతు రుణమాఫీ అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలో కేవలం కొంత మందికే వస్తున్నట్లు పేర్కొన్నారు. లక్షలోపు అని చెప్పినప్పటికి ఇంకా పదిశాతం మంది రైతులకు కూడా రాలేదని ఆయన పేర్కొన్నారు. రైతు బంధు పదిఎకరాల వరకే పరిమితం చేస్తారనే ఆలోచిస్తున్నట్టు తెలిసినా అది మంచిదేనని కానీ వారికి తొందరగా వేస్తే రైతు సంతోషిస్తాడని తెలిపారు. వరి నార్లు పడుతున్న సమయంలో రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతి రైతుకు వెంటనే రైతు బంధు ఇవ్వాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం నెల ముందే వేసేదని దాంతో రైతులు ఎంతో సంతోషంగా ఉండేవారని పేర్కొన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి ఆరు నెలలు కావస్తున్నా స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించకపోవడంతో గ్రామాల పరిస్థితి దార/సంగా మారిందన్నారు. స్పెషల్ ఆఫీసర్‌లను నియమించడంతో గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి పూర్తి మురికి కూపాలుగా మారుతున్నాయాని, కనీసం చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్‌లను కూడా పంపని పరిస్థితి ఉందని దాంతో గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో అన్న చందందగా మారిందని విమర్శించారు. గతంలో సర్పంచ్‌లు ఉన్న సమయంలో గ్రామాలను పూర్తి పారిశుభ్రంగా ఉంచేవారాన్నరు. వర్షాకాలం కావడంతో గ్రామాలలో పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నట్టు స్పెషల్ ఆఫీసర్లు కేవలం రావడం పోవడం తప్ప గ్రామాభివృద్ధిపై ఎలాంటి స్పందనలేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు బంధు ఇవ్వాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు మాంగ్యానాయక్ డిమాండ్ చేశారు.

పాఠశాలల్లో బోనాల సందడి

పల్లవి మోడల్ స్కూల్లో ..

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో బోనాల పండగ సంభరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పోతరాజులు, శివసత్తులు వివిధ వేషధారణలో విద్యార్థిని, విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా భాగంగా పాఠశాల చైర్మెన్ డా.పి.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రావీణ్యం చాటేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అవన్ పబ్లిక్ స్కూల్లో ..

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్‌లో పట్టణంలో ఉన్న అవన్ పబ్లిక్ స్కూల్లో శనివారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జె.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల పండుగ తెలంగాణాలో ఒక ప్రత్యేక ఉత్సవంగా నిర్వహిస్తారన్నారు. ఈ పండుగను ఒక ప్రత్యేక ఉత్సవంగా చేసుకుంటారన్నారు. ఎల్లమ్మ, మైసమ్మ మహంకాలమ్మ, దుర్గమ్మ పోచమ్మ, డొక్కాలమ్మ అంటూ వివిధ రూపాల్లో గ్రామ దేవతలను ఆరాధిస్తారని తెలిపారు. పాఠశాల విద్యార్థులు విద్యార్థులు చేసిన పోతరాజు నృత్యాలు అందర్నీ అలరించాయన్నారు. విద్యార్థులందరూ శివసత్తులు,పోతరాజులు బోనాలు తలపై పెట్టుకుని అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని విద్యార్థులందరూ ఉన్నత స్థానాల్లో ఉండాలని బోనాలు తీసిన సందర్భంగా దేవతలకు పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి ప్రార్థించారు.ఈ బోనాల పండుగ ఉత్సవంలో కరస్పాండెంట్ రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

మంజీర విద్యాలయంలో ..

నవతెలంగాణ-రామాయంపేట

ఆషాడ మాసం ఉత్సవాలలో భాగంగా రామాయపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల పోతరాజుల వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. విద్యార్థినీలు బోనాలను తయారుచేసి పూజా కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వాసవి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు పాటించడం కూడా ఎంతో అవసరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులలో నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అఖిలేష్ రెడ్డి, సాయి, రిత్విక్ రెడ్డి, వల్లభ, సుష్మేంధర్, రామ్ చరణ్‌లు పోతరాజుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, మౌనిక, మీనా ,శ్రీశైలం ,యాదగిరితో పాటు పలువురు పాల్గొన్నారు.









ప్రజ్ఞాపూర్ సెయింట్ మెరిస్ స్కూల్‌లో

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థులు బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. శనివారం స్కూల్ విద్యార్థులు బోనాలు, పోతారాజుల వేషధారణలో సందడి చేశారు. సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలను తలపై ఉంచి, డప్పు మేళాలతో అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కటా రాయప్ప మాట్లాడుతూ ప్రతి ఆషాడ మాసంలో పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిబింబంగా బోనాల పండుగను నిర్వహించారు. దీని వలన విద్యార్థులకు మన సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ..

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు అమ్మవారి అవతారంలో బోనాలు ఎత్తుకున్నారు. అలాగే విద్యార్థులు పోతరాజుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా జీఎం నాగేంద్ర మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయమైన బోనాల పండుగ విశిష్టతను పిల్లలకు ప్రాక్టికల్‌గా చాటి చెప్పేందుకే ఈ పండగ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మల్లెంపాటి శ్రీవిద్య, శ్రీధర్, ఏజీఎం మధు, పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జీలు కృష్ణవేణి, లహరిక, వినీత, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రాష్ట్రం ప్రభుత్వ ప్రకటించిన బడ్జెట్ పై మాట్లాడే బీజేపీ నాయకులు మన తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ ఎంత కేటాయించారో చెప్పాలని హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు డిమాండ్ చేశారు. శనివారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలని బీజేపీ నాయకులు అనడం సిగ్గుచేటన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కనీసం తెలంగాణ పేరే లేకపోవడంపై నాయకులు మాట్లాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం తప్ప ప్రజల కోసం ఏర్పాటుచేసిన బడ్జెట్ కాదని విమర్శించారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ భుక్య సరోజన, మాజీ పట్టణ అధ్యక్షులు ఆక్కు శ్రీనివాస్, వెన్నరాజు, బూరుగు కృష్ణస్వామి, పిల్లి తిరుపతి, పోతుగంటి బాలయ్య, సంఘ కుమార్, బికే నాయక్, గొట్టే కవిత, బోనగిరి రజిత, చిదురాల స్వరూప పిన్నింటి సుష్మ కుంద్ర రమాదేవి, బోయిని కమలమ్మ, చావుల కోటేశ్వరరావు, సావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దోసపల్లిలో నేటి నుంచే బోనాల పండుగ

నవతెలంగాణ-మనూర్



మండలంలోని దోసపల్లిలో నేటి(ఆదివారం) నుంచి జరిగే బోనాల పండుగను విజయవంతం చేయాలని నిర్వహకులు బీరదార్ దత్తు కోరారు. ప్రతీయేడు ఆషాడమాసం సందర్భంగా గ్రామ దేవతలకు పూజలు చేసి ఊరేగింపుగా బోనాలు తీస్తున్నామన్నారు. ఈ యేడు కూడా వైభవంగా బోనాలు జరుగుతున్నాయని.. కాబట్టి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు అన్నదానం సౌకర్యం కూడా కల్పించినట్టు చెప్పారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-చేగుంట



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలంలోని చెట్లనర్సంపల్లి గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో దుబాషి గోపి సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ద్వారా 126 మంది పేషెంట్స్‌కు డాక్టర్ లాహిరి, శ్వేతలు పరీక్షలు చేసి వారికి ఉచితంగా రూ.32,000 విలువైన మందులు ఉచితంగా అందించారు. 26 మంది రోగులకు వివిధ శాస్త్ర చికిత్సలకై మల్లారెడ్డి హాస్పిటల్‌కు తీసుకువెళ్తామని, పిఆర్‌ఓ రవి, సాయి, పవన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగ్రామ్ చెర్మాన్ ఆకుల సుఖేందర్, ప్రెసిడెంట్ బుర్క నాగరాజు, సెక్రెటరీ రజనకు రామచంద్రం, పాస్ట్ ప్రెసిడెంట్‌లు దాసోజి వీరబ్రహ్మం, వర్గంటి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ కాంతి రమేష్, లయన్స్ సభ్యులు సూర్యప్రకాష్, బోగ రాజు, గొట్టాల నరేష్, గ్రామ నాయకులు భాస్కర్,నార్సింలు, హేమ మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు..

బీసీల పట్ల వివక్ష చూపుతున్న మోడీ

సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్

నవతెలంగాణ -గజ్వేల్



బీసీల పట్ల మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా వివక్ష చూపుతుందని సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్ అన్నారు. శనివారం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు విషయంలో కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. పార్లమెంటులో వెంటనే బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పది సంవత్సరాలుగా బీసీ బిల్లు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్న మోడీ మాత్రం బీసీలను పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన చెందారు. బీసీ రిజర్వేషన్లు తేలిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీల రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందని తన వ్యక్తిగత అభిప్రాయం అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ బీసీలకు న్యాయం చేస్తుందని బీసీ రిజర్వేషన్ల తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తుందని సంపూర్ణ విశ్వాసం ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పట్ల సానుకూలంగా ఉన్నారని ఆయన తెలిపారు. బీసీల పట్ల బీజేపీకి కేంద్రంలోని రాష్ట్రంలో గాని చిత్తశుద్ధి లేదని ఉంటే బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పార్లమెంటు సమావేశాలు ముగిసేలోపు బీసీ బిల్లు ప్రవేశ పెట్టకపోతే బీసీలు పెద్ద ఎత్తున ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాస్తారోకో ధర్నాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీలను కదిలిస్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కన్న యాదవ్, అక్కారం రాజు, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

డీ.ఏ విడుదలకు సుముఖితపై హర్షం



నవతెలంగాణ-జోగిపేట

కరువు భత్యం(డీ.ఏ) కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చే రాష్ట్ర ప్రభుత్వం చాలాకాలంగా వాయిదాపడిన డీఏ బకాయిలను చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు త్వరలో ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ జీఆర్ఈఏ జోగిపేట అందోల్ మండల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి. ప్రేమ్ కుమార్, ఎం. మనోహర్ ప్రసాద్ జైన్, కార్యవర్గ సభ్యులు శంకరప్ప, నవీన్ కుమార్, రాంరెడ్డి,రాధాకృష్ణ గౌడ్, దుర్గారాం, నర్సిములు రాజయ్య వీరేశం పాండురంగం, సదశివగౌడ్, భూమయ్యలు హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం ఆశించదగ్గ విషయమన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండాపూర్



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో కొండాపూర్ మండలంలోని ఎస్సీ గురుకుల పాఠశాల, కొండాపూర్ ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో శనివారం సర్వే చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ.. సంక్షేమ గురుకుల హాస్టళ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాద న్నారు. వెంటనే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గురుకుల పాఠశాల కిటికీలు విరిగిపోయాయని.. బాత్రూం డోర్స్ లేవని, పిచ్చి మొక్కలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమస్యలన్ని పరిష్కరించి.. పారిశుధ్యాన్ని మెరుగుప రచాలన్నారు. విద్యార్థుల మెనూ డబ్బులు పెంచాలని కొండాపూర్ ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను రిపేర్ చేయాలని, విద్యాంస్థలకు దుప్పట్లు, బట్టలు, నోట్ పుస్తకాలు వెంటనే ఇవ్వాలని హాస్టల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజ య్య సావ వాజిక ఉద్యమనాయకులు బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం



నవతెలంగాణ-జిన్నారం

రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిందని.. వికలాంగుల సంక్షేమం, ఆసరా పెన్షన్స్ లకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదంటూ వికలాంగుల జాతీయ హక్కుల వేదిక మండల కమిటీ సభ్యులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన చేపట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం చేశారంటూ బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా పటాన్‌చేరు డివిజన్ అధ్యక్షులు జయలక్ష్మి, కార్యదర్శి నర్సిములు, ఉపాధ్యక్షులు బాలు, రాజు, సత్యనారాయణ, కృష్ణ బృందం మాట్లాడుతూ.. రూ.2,91,159 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. బడ్జెట్ ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ ప్రసంగంలో 137 అంశాలను అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు ప్రస్తావించినప్పటికీ.. ఎక్కడ కూడా వికలాంగుల అంశం లేకపోవడం దురదృష్టకరమన్నారు. 12.02శాతం గల వికలాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.6000కు, ఇతర పెన్షన్ రూ.4000కు పెంచేందుకు ఎందుకు నిధులు కేటాయించలేని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వికలాంగుల రుణాలు, సహాయ పరికరాలు, స్కాలర్‌షిప్స్ వంటి వాటికి నిధులు ఏమాత్రం కేటాయించలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభయ హస్తం 6 హామీలలో చేయూతకు కూడా నిధులు ఎందుకు కేటాయించలేదని మండిపడ్డారు. ఆదాయాన్ని తగ్గించుకునేందుకు సంస్కరణలు అమలు చేస్తామని ఆర్థిక మంత్రి చెప్పడం అంటే సంక్షేమ పథకాలను రద్దు చేయాలనే కుట్ర దాగి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పంపిణి వ్యవస్థకు 3836 కోట్లు కేటాయింపులతో వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వడం ఆచరణలో సాధ్యం కాదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ హక్కుల వేదిక డివిజన్ అధ్యక్షులు జయలక్ష్మి, డివిజన్ నాయకులు నవీన్ చారి,శ్రీకాంత్, నర్సింహా,వీరాస్వామి బృందం పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

క్రాంతి పాఠశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండగ ప్రతిక అని క్రాంతి పాఠశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి అన్నారు. పాఠశాల చైర్మన్ అర్పిత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్షాలు బాగా కురవడంతోపాటు, పాడి పంటలు వృద్ధి చెందాలని, అందరు సంతోషంగా ఉండాలని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై తెలియజేయడం మన అందరి బాధ్యత అన్నారు. అమ్మవారి దయతో తెలంగాణ ప్రజలంతా ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ప్రార్థిస్తున్నానన్నారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని, పోతురాజుల వేషధారణతో చేసిన విన్యాసాలు చూపరులను ఎంతో గాను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుమార స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం చందన అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు ఈ సందర్భంగా పురోహితులు మేట్టు రాములు శర్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకోవడం జరిగిందని తెలిపారు

మహనీయుల విగ్రహాలను వెంటనే ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - నార్సింగి

మెదక్ పట్టణ కేంద్రం, నర్సాపూర్ పట్టణ కేంద్రాలలో బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయాలని, ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్ విగ్రహాన్ని మెదక్, నర్సాపూర్ లలో ఏర్పాటు చేయాలని మాలల హక్కుల సాధన సమితి, తెలంగాణ రాష్ట్ర వ్యస్థాపక అధ్యక్షుడు బొమ్మల మెస్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెదక్, నర్సాపూర్ పట్టణ కేంద్రాలలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ ల విగ్రహాలను గత పది సంవత్సరాల క్రితం రోడ్ల వెడల్పు పనుల లో భాగంగా తీసివేశారని, రోడ్డు పనులు పూర్తి అయి దశాబ్ది కాలం గడుస్తున్నా తిరిగి ఏర్పాటు చేయలేదని వాపోయారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్, బహుజన నాయకుడైన జగ్జీవన్ రాం, ప్రజా యుద్ధ నౌక, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్ ల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, చైర్మన్, సర్పంచులకు వినతి పత్రాలు సమర్పించామని అన్నారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైసయ్య తో పాటు రాష్ట్ర నాయకురాలు రాయిలాపురం నాగమణి, రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, కాసాల విఠల్, పిల్లుట్ల స్వామి, చింతకింది బాల ఎల్లం లు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ జవాన్ పుట్ట పవన్‌కు పోలీస్ మోడల్ ఫర్ గ్యాలరీ అవార్డు

నవతెలంగాణ -నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ పుట్ట పవన్ కుమార్‌కు సీఆర్పీఎఫ్ వ్యవస్థాపక దినం సందర్భంగా న్యూఢిల్లీలోని సీఆర్పీఎఫ్ ఇన్స్టిట్యూషన్లో అవార్డు అందించారు. ఫిబ్రవరి 9 తేదీ 2020 రోజున సీఆర్పీఎఫ్ 204 కోబ్రా ద్వారా కూంబింగ్ ఆపరేషన్ చేశారు. గ్రామం ఇరాపల్లి బీజాపూర్ ఛత్తీస్గఢ్ క్షేత్రంలో నక్సల్ ద్వారా ఎన్ కౌంటర్ జరిగింది. అందులో ముగ్గురు సైనికులు అమరులయ్యారు. ఆరుగురు సైనికులు గాయపడ్డారు. ఇందులో మన తెలంగాణ వాసులైన పుట్ట పవన్ కుమార్, పవర్ పాండురంగ గాయాలపాలయ్యారు. రాష్ట్రపతి ద్వారా గణతంత్ర దినోత్సవం 15 ఆగస్టు 2023 రోజు 8 మంది సైనికులకు పోలీస్ మెడల్ ఫర్ గ్యాలరీ అవార్డు ను అమలు చేశారు. అందులో మన తెలంగాణ వాసులైన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంనికి చెందిన జవాన్ పుట్ట పవన్ కుమార్, అదిలాబాద్ జిల్లాకు చెందిన జవాన్ పవర్ పాండురంగలకు 27జులై 2024 శనివారం 86వ సీఆర్పీఎఫ్ వ్యవస్థాపక దినం సందర్భంగా యూనియన్ హెూం సెక్రటరీ అజయ్ కుమార్ బల్ల, సీఆర్పీఎఫ్ డీజీపి అనీష్ దయాల్ సింగ్‌లు పోలీస్ మెడల్ ఫర్ గ్యాలరీ అవార్డును, మెమోంటోను జవాన్లకు అందించారు.

క్రీడలకు బడ్జెట్ కేటాయింపు చారిత్రాత్మకం

తెలంగాణ సీఎం, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌కి కృతజ్ఞతలు
కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి రూ.325 కోట్లు కేటాయించడం హర్షణీయమని కరాటే మాస్టర్ , బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ యువ స్పోర్ట్స్ కరాటే అకాడమి ఫౌండర్ బూరాని శ్రీకాంత్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడారు. క్రీడారంగానికి మునుపెన్నడూ లేని విధంగా బడ్జెట్ కేటాయించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలకు తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రేపటి భావితరం యువత స్వామి వివేకానందుని బాటలో అడుగులు వేస్తూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాల్లో ముందుండాలని సూచించారు.

దరఖాస్తుకు స్పందించి సందర్శించిన డిఎల్పి ఓ

నవతెలంగాణ- సిద్దిపటరూరల్:

డ్రైనేజీ సమస్యకు సంబంధించి వచ్చిన ప్రజాపాలన దరఖాస్తుకు డిఎల్పిఓ స్పందించి శనివారం రావరుకుల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు డ్రైనేజీ సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిప్రసాద్ పంచాయతీ కార్యదర్శి శిల్పా, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కూతురు దగ్గరికని వెళ్లిన వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ -దుబ్బాక

కూతురు దగ్గరికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డులో శుక్రవారం జరిగింది.దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు.. గంభీర్ పూర్ ఇస్తారి (65) ఈనెల 26 న ఉదయం 10 గంటలకు మల్లాయిపల్లి వార్డు లో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లాడు. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాలేదు.ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది.చుట్టుపక్కల ,బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీలభ్యం కాలేదు.కుమారుడు గంభీర్ పూర్ ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ - నార్సింగి :

మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ హెచ్చరించారు. ఎస్ఐ అహ్మద్ శనివారం నార్సింగి - మిర్జాపల్లి రోడ్డులో సిబ్బంది తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తాగి వాహనాలు నడిపితే జరిమానాలు, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రం జాతీయ రహదారి కి సమీపంగా ఉందని, తాగి వాహనాలు నడిపితే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, తద్వారా విలువైన ప్రాణాలు కోల్పోతారని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు హెల్మెట్ విధిగా ధరించాలని, కారు లో ప్రయాణం చేసే వారు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని, ప్రమాదాలను నివారించడం లో తమకు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ విజ్ఞప్తి చేశారు.

నేత్రదానం గొప్పది

నవతెలంగాణ -గజ్వేల్

నేత్రదానం గొప్పదని వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్తా అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో తాటిపల్లి భాగ్యలక్ష్మి అనే మహిళ మరణంతో ఆమె నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు భర్త రవీందర్ ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భాగ్యలక్ష్మి కుటుంబం ఎంతో బాధలో ఉన్నప్పటికీ భవిష్యత్తు ఉన్న భాగ్యలక్ష్మి నేత్రాలు దానం చేస్తే మరికొన్ని దశాబ్దాల పాటు లోకాన్ని చూసినట్లు ఉంటుందని కుటుంబ సభ్యులు భావించి నేత్రదానాలు చేసినట్లు ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో గజ్వేల్ పట్టణంలో చాలామంది నేత్రదానాలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు నంగునూరు సత్యనారాయణ, సిద్ధి నవీన్ కుమార్, ఉమేష్, అయితే సత్యనారాయణ, మహేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో ఇటీవల దొడ్ల యాదమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంద్రగు వెంకటేష్, ఎర్రం సాయి, తదితరులు పాల్గొన్నారు.